


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


యోగాభ్యాసనతో ఆరోగ్యం

21న కార్యక్రమం విజయవంతం చేయండి

- సీఎం చంద్రబాబు పిలుపు

2

# రైతును ఆదుకుందాం..

- ఈ విషయంలో కేంద్రం సహకారం అవసరం
- సుంకాలు, జీఎస్టీ తగ్గించే చర్యలు తీసుకోండి..
- హెచ్టీ బర్లీ కొనుగోలుకు రూ.150 కోట్లు సాయం చేయండి
- ఆక్వా ఎగుమతులపై సుంకాల భారం తగ్గేలా అమెరికాతో చర్చించండి
- మ్యాంగో పల్ప్‌పై జీఎస్టీ తగ్గించండి
- పామాయిల్‌పై దిగుమతి సుంకం తగ్గింపుపై పునరాలోచన చేయాలి
- కేంద్రమంత్రి పీయూష్‌కు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి..
- సీఎం క్యాంప్ కార్యాలయంలో ఇరువురు సుదీర్ఘ భేటీ

2



రైతు ఉపశమన చర్యలపై చర్చించా

సీఎం చంద్రబాబు నాయుడు

2



## నాన్నే.. నా బాస్

● ఫాదర్స్ డే సందర్భంగా లోకేష్ విషెస్

మంత్రి నారా లోకేశ్ తన తండ్రి, ఏపీ సీఎం చంద్రబాబుకు ఫాదర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా పోస్టు పెడుతూ.. 'నాకు స్ఫూర్తి, మెంటార్, మార్గదర్శి, బాస్ మా నాన్నే.. హ్యాపీ ఫాదర్స్ డే నాన్న' అని లోకేశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబుతో కలిసున్న ఓ ఫొటోను షేర్ చేశారు.



'తల్లుల' విజయంపై

## ఎందుకంత కడుపుమంట?

- ◆మీ అక్రమాలే అందరికీ అంటగడితే ఎలా?
- ◆ఈనో పంపుతాను, మంట తగ్గించుకోండి
- ◆జగన్‌రెడ్డి దుష్ప్రచారంపై లోకేష్ సెటైర్లు

2

తల్లికి వందనంపై జగన్‌రెడ్డి, వైసీపీ నేతల విషప్రచారంపై లోకేష్ ఎక్స్ వేదికగా స్పందించారు. "తల్లుల కళ్లలో ఆనందం చూసి..జగన్‌రెడ్డి కడుపు మంట మూడింతలు పెరిగింది.. విష పత్రికలో ఫేక్ ప్రచారానికి తెరలేపారు..దొంగ లెక్కలు, డబ్బులు కొట్టేయడంలో దిట్ట జగన్‌రెడ్డి.. మాది ప్రజా ప్రభుత్వం తప్పు చేయం..చేయనివ్వం. జగన్‌రెడ్డికి కడుపు మంటగా ఉన్నట్టుంది. రెండు ఈనో ప్యాకెట్లు పంపిస్తాను వాడండి.."అంటూ సెటైర్లు వేశారు.

## తల్లికి వందనంతో మాట నిలుపుకున్నాం

- ప్రజా సంక్షేమమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యం
- జగన్‌రెడ్డిలా మాట మార్చడం తెలియదు
- మహిళలపై వ్యాఖ్యలు జగన్ స్క్రిప్టే
- మంత్రి కొల్లు రవీంద్ర


3

## 67 లక్షల మందికి తల్లికి వందనం రికార్డ్

● వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు




5




## అమ్మఒడిలో జగన్‌రెడ్డి మోసం బట్టబయలు

- రూ.26 వేల కోట్ల పైనే తల్లులకు ఎగనామం
- గణాంకాలతో సహా ఆధారాలు బయటపెట్టిన స్వచ్ఛాంధ్ర చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్
- తల్లికి వందనం పథకం అమలుతో సీఎం చంద్రబాబు మాట నిలుపుకున్నారు
- ఎంతమంది పిల్లలున్నా నగదు జమ చేస్తున్నారు
- 67,27,164 మంది బిడ్డలకు నిధుల విడుదల
- లోకేష్ సవాల్‌ను స్వీకరించకుండా పారిపోయారు
- చట్టపరమైన చర్యలను ఎదుర్కోవాల్సిందే



కోతల మాస్టర్ ఘనకార్యం

4

నిరసన తెలుపుతుంటే

## మహిళలపై దాడి చేయిస్తారా?



- రైతులను సైతం అవమానిస్తారా?
- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తారా?
- వైసీపీ మూకల ఆగడాలు చూస్తూ ఊరుకోం
- గృహనిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి ధ్వజం

3

చైతన్యరథం

# రైతును ఆదుకుందాం..

- ఈ విషయంలో కేంద్రం సహకారం అవసరం
- సుంకాలు, జీఎస్టీ తగ్గించే చర్యలు తీసుకోండి..
- హెచ్డీ బర్లీ కొనుగోలుకు రూ.150 కోట్లు సాయం చేయండి
- ఆక్వా ఎగుమతులపై సుంకాల భారం తగ్గేలా అమెరికాతో చర్చించండి
- మ్యాంగో పల్ప్‌పై జీఎస్టీ తగ్గించండి
- పామాయిల్‌పై దిగుమతి సుంకం తగ్గింపుపై పునరాలోచన చేయాలి
- కేంద్రమంత్రి పీయూష్‌కు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి
- సీఎం క్యాంప్ కార్యాలయంలో ఇరువురు సుదీర్ఘ భేటీ





అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలోని వివిధ వాణిజ్య పంటలు, ఆక్వా రైతుల కష్టాలపై సీఎం చంద్రబాబు– కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మధ్య ఆదివారం భేటీలో కీలక చర్చ జరిగింది. ఏపీ పర్యటనకు వచ్చిన కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ సీఎం చంద్రబాబు నాయుడుతో సీఎం క్యాంపు కార్యాలయంలో భేటీ అయ్యారు. భేటీలో హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోలు, క్రూడ్ పామాయిల్‌పై దిగుమతి సుంకం తగ్గింపు, ఆక్వా ఎగుమతులపై అమెరికా సుంకాల విధింపు, మ్యాంగో పల్ప్‌పై జీఎస్టీ తగ్గింపువంటి అంశాలపై ఇరువురు మధ్య చర్చ జరిగింది. ఆయా అంశాలపై రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను.. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కేంద్ర మంత్రికి సీఎం చంద్రబాబు వివరించారు. అలాగే ఈ ఇబ్బందులను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వపరంగా తీసుకుంటున్న చర్యలను కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లిన సీఎం చంద్రబాబు, ఈ అంశాల్లో కేంద్ర సహకారాన్ని కోరారు.

**హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోలుకు రూ.150 కోట్లు ఇవ్వండి**

ప్రస్తుత సీజన్‌లో హెచ్డీ బర్లీ, వైట్ బర్లీ పొగాకు సాగు చేసిన రైతులు తగ్గిన ధరలతో ఇబ్బందులు పడుతున్నారని కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌కు సీఎం చంద్రబాబు వివరించారు. పొగాకు కొనుగోలు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే చర్యలను ప్రారంభించిందని తెలిపారు. దీంట్లో భాగంగా రూ.300 కోట్ల వ్యయంతో 20 మిలియన్ కేజీల పొగాకు కొనుగోలు చేయాలని నిర్ణయించినట్టు సీఎం వెల్లడించారు. ఈమేరకు బాపట్ల, గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో 7 కొనుగోలు కేంద్రాలను ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా ఏర్పాటు చేసినట్టు వివరించారు. కోనుగోలు కోసం రూ.150 కోట్లను టొబాకో బోర్డు ద్వారా వ్యయం చేసేలా చూడాలన్నారు. ప్రస్తుతం ఏపీలో 1.31 లక్షల హెక్టార్లల్లో పొగాకు సాగు చేశారని, గతేడాదికంటే ఈసారి సాగు విస్తీర్ణం పెరిగిందని కేంద్ర మంత్రికి సీఎం చంద్రబాబు వివరించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో పొగాకుకు డిమాండ్ తగ్గడంతో ధరల విషయంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. రాష్ట్రంలో పొగాకు ఉత్పత్తి, మార్కెటింగ్‌ను టొబాకో బోర్డు పరిధిలోకి తెచ్చేలా చట్టాన్ని సవరించాలని సీఎం చంద్రబాబు కోరారు.

**క్రూడ్ పామాయిల్‌పై సుంకం తగ్గింపు గురించి పునరాలోచన చేయండి**

క్రూడ్ పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని తగ్గించడంవల్ల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందిని సీఎం చంద్రబాబు కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దిగుమతి సుంకాన్ని 10 శాతానికి తగ్గించడంతో పామాయిల్ రైతులకు సరైన ధర రావడం లేదని వివరించారు. క్రూడ్ పామాయిల్‌పై దిగుమతి సుంకం విషయంలో పాత విధానాన్నే కొనసాగించాలని కోరారు. సుంకం తగ్గింపుతో కేంద్రం నిర్దేశించిన నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ లక్ష్యాలను చేరుకోలేమన్న విషయాన్ని గమనించాలని చంద్రబాబు సూచించారు.

**ఆక్వా రైతును ఆదుకోండి**

ఆక్వా ఎగుమతులపై అమెరికా విధించిన సుంకాలవల్ల ఏపీలోని 8 లక్షల ఆక్వా రైతులు నష్టపోతున్నారని కేంద్రమంత్రికి సీఎం చంద్రబాబు వివరించారు. ఆక్వా ఉత్పత్తులపై అమెరికా విధించిన 27శాతం సుంకాన్ని తగ్గించేలా ఆ దేశ అధికారులతో మాట్లాడాలని కోరారు. ఆక్వా రైతులపై ఈ టారిఫ్ భారం తగ్గించి సంక్షోభంనుంచి బయటపడేసేలా కేంద్రం చొరవ తీసుకోవాలని కోరారు. అమెరికా విధించిన సుంకాల వల్ల ఆక్వా రైతులు, హేచరీలు, ఫీడ్ మిల్లులు, ప్రాసెసింగ్ యూనిట్లు, ఎగుమతి దారులు సంక్షోభంలో పడ్డారని ముఖ్యమంత్రి వివరించారు.

**మ్యాంగో పల్ప్‌పై జీఎస్టీని తగ్గించండి**

మ్యాంగో పల్ప్‌పై జీఎస్టీని 12నుంచి 5శాతానికి తగ్గించాలని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను సీఎం చంద్రబాబు కోరారు. మామిడి తాండ్రపై 5 శాతం జీఎస్టీ విధిస్తున్నారని, అదే తరహాలో మ్యాంగో పల్ప్‌కు కూడా వర్తింపచేయాలని సూచించారు. జీఎస్టీ తగ్గిస్తే మామిడి రైతులకు, పల్ప్ పరిశ్రమలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఇప్పటికే ఈ విషయాన్ని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి తీసుకెళ్లినట్టు సీఎం చంద్రబాబు పీయూష్ గోయల్‌కు వివరించారు. సీఎం చంద్రబాబు చేసిన విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలోని పొగాకు, పామాయిల్, మామిడి రైతులకు మేలు కలిగేలా చర్యలు చేపడతామని అన్నారు. భేటీ అనంతరం కేంద్రమంత్రిని సీఎం చంద్రబాబు శాలువాతో సత్కరించి.. జ్ఞాపికను అందచేశారు.

## రైతు ఉపశమన చర్యలపై చర్చించా

**- సీఎం చంద్రబాబు నాయుడు**

కష్టాల్లోవున్న రైతుకు ఉపశమన చర్యలపై కేంద్రంతో చర్చించినట్టు సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. 'కేంద్ర మంత్రి పియూష్ గోయల్‌తో ఆంధ్రప్రదేశ్ పురోగతికి సంబంధించిన కీలక విషయాలపై ఆదివారం ఉత్పాదక చర్చలు సాగించాను. పొగాకు రైతులకు కేంద్రం మద్దతు, మామిడి గుజ్జుపై జీఎస్టీ తగ్గింపు, ఆక్వా ఎగుమతులకు ఉపశమనం, ముడి పామాయిల్ దిగుమతి సుంకాలను సమీక్షించాలని అభ్యర్థించాను. పారిశ్రామిక అభివృద్ధి, మౌలిక సదుపాయాల సౌకర్యాలు, యువతకు ఉద్యోగాలు, నైపుణ్యాభివృద్ధి అవకాశాలను సృష్టించడం లక్ష్యంగా మూడు పారిశ్రామిక పార్కుల అభివృద్ధి గురించీ మేము చర్చించాము. ఎగుమతులు, దిగుమతులలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా మారడానికి కేంద్రం పూర్తి మద్దతు ఉంటుందని కేంద్రం తరపున మంత్రి పీయూష్ హామీ ఇచ్చారు. ఆయన సానుకూల స్పందనకు ధన్యవాదాలు. రైతుల సంక్షేమం, రాష్ట్ర పురోగతికి మేము కలిసి పనిచేయడం కొనసాగిస్తాము' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## యోగాభ్యాసనతో ఆరోగ్యం

***- 21న కార్యక్రమం విజయవంతం చేయండి***

***- సీఎం చంద్రబాబు పిలుపు***

అమరావతి (చైతన్య రథం): ప్రపంచానికి భారత దేశం ప్రసాదించిన దివ్యవరం యోగా అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఈనెల 21న విశాఖపట్నంలో నిర్వహించే యోగా కార్యక్రమంలో ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈమేరకు ఎక్స్ వేదికా పోస్టు పెడుతూ.. "ఆరోగ్యాన్నే కాకుండా ఆయుష్షును పెంచే యోగా మన జీవన విధానం కావాలి.

ఈనెల 21న విశాఖపట్నంలో 11వ ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య అతిధిగా పాల్గొంటున్నారు. రండి, మీరూ కార్యక్రమంలో పాల్గొనండి. యోగాను జీవితంలో భాగం చేసుకుందాం.. ఆరోగ్యంగా జీవిద్దాం' అని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

## 'తల్లుల' విజయంపై ఎందుకంత కడుపుమంట?

- మీ అక్రమాలే అందరికీ అంటగడితే ఎలా?
- ఈనో పంపుతాను, మంట తగ్గించుకోండి
- జగన్‌రెడ్డి దుష్ప్రచారంపై లోకేష్ సెటైర్లు



అమరావతి (చైతన్య రథం): తల్లికి వందనం అద్వితీయ విజయం సాధించటంతో తల్లుల కళ్లలో ఆనందం చూసి జగన్‌రెడి కడుపు మంట మూడింతలు పెరిగిందని మంత్రి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. మరోసారి తన విష పత్రికలో ఫేక్ ప్రచారానికి తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. 'ఆరుగురుకంటే ఎక్కువమంది పిల్లలున్న తల్లులు, అనాథ శరణాలయాల్లో ఉంటున్న పిల్లలకు ఇంకా డబ్బులు జమ చేయలేదని వెల్లడించారు. గ్రామ సచివాలయం, వార్డు సచివాలయం సిబ్బంది ఫీల్డ్ వెరిఫికేషన్ చేసిన తరువాత మాత్రమే వారికి నిధులు విడుదల అవుతాయి. దొంగ లెక్కలు, డబ్బులు కొట్టేయడం జగన్‌రెడ్డి బ్రాండ్. వైకాపా పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలే అందరూ చేస్తారనుకుంటే ఎలా? మాది ప్రజా ప్రభుత్వం, తప్పు చెయ్యం. చెయ్యనివ్వం. జగన్‌రెడ్డికి కడుపు మంటగా ఉన్నట్టుంది. రెండు ఈనో ప్యాకెట్లు పంపిస్తాను వాడండి.. కాస్త తగ్గుతుంది' అంటూ మంత్రి నారా లోకేష్ ఎద్దేవా చేశారు.

## ఆశావహులకు మీరు ప్రేరణ

***- నీట్ ర్యాంకర్లకు సీఎం చంద్రబాబు అభినందనలు***

అమరావతి (చైతన్య రథం): నీట్ (యూజీ – 2025)లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. 'రెండు తెలుగు రాష్ట్రాల విద్యార్థులు అద్భుతంగా రాణించారు. దేశవ్యాప్తంగా 18వ ర్యాంకు సాధించిన తెలంగాణకు చెందిన కాకర్ల జీవన్‌సాయి కుమార్, 19వ ర్యాంకు సాధించిన ఏపీకి చెందిన దర్భా కార్తీక్ రామ్‌లకు అభినందనలు. మీ కృషి ఫలించింది, వైద్య వృత్తికలను నెరవేర్చుకోవాలనుకునే ఆశావహులందరికీ ప్రేరణగా నిలుస్తుంది' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# నిరసన తెలుపుతుంటే మహిళలపై రాళ్లు, చెప్పులు వేయిస్తారా?

- రైతులను సైతం అవమానిస్తారా?
- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తారా?
- వైసీపీ మూకల ఆగడాలు చూస్తూ ఊరుకోం
- గృహనిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి ధ్వజం

మంగళగిరి (చైతన్యరథం): ఇటీవల సాక్షిలో మహిళలను అవమా నపరచారని పొదిలిలో నిరసన చేస్తుంటే మహిళలపై రాళ్లు, చెప్పు లు వేస్తారా? అని మంత్రి కొలుసు పార్థసారథి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా ప్రతి నిధులు ఎవరైనా సరే రైతులకు న్యాయం చేయాలి గాని.. ఎవరైనా సరే రండి తొక్కి పడేస్తా మంటారా? అని ప్రశ్నించారు. పొదిలిలో పొగాకు రైతులను పరామర్శించాలనే మిషతో జగన్ వెళ్లారు. వెళ్లే టప్పుడు ఎవరైనా సరే రండి తొక్కి పడేస్తామనే బ్యానర్‌లతో వెళ్తా రా? మీ సొంత ఛానల్ సాక్షిలో మహిళా సమాజాన్ని కించపరిచే విధంగా మాట్లాడి నందుకు నిరసన తెలియజేయడానికి అక్కడికి వచ్చిన మహిళలు, పోలీసులపై చెప్పులు, రాళ్లు విసిరారు. ఇదం తా చూస్తూ ఊరుకోవాలా? అని ప్రశ్నించారు.

## రైతులను తొక్కిపడేస్తామంటారా..

వైసీపీ నాయకులు బల ప్రయోగం పేరుతో, పరామర్శ పేరుతో ర్యాలీల పేరుతో రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగి స్తున్నారు. దీనిని ప్రభుత్వం చూస్తూ ఊరుకోవాలా? వారి ఆగడాలు అనేకమంది చూశారు. ర్యాలీలు చేసేటప్పుడు రైతులకు న్యాయం చేయాలి, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి, పొగాకు రైతుల్ని కాపాడాలి, కోకో రైతుల గోడు పట్టించుకోవాలి అని ప్లకార్డులు ఉండాలి కానీ, ఎవరైనా సరే రండి తొక్కిపడేస్తామని ప్లకార్డు లు ప్రదర్శిస్తారా? ప్రజాస్వామ్యంలో ఇలా చేయొచ్చా? జగన్ పొది లిలో చేసింది రైతులను పరామర్శించడానికి చేసిన ర్యాలీయా? లేక విధ్వంసాలు సృష్టించడానికి చేసిన ర్యాలీయా అనే అనుమా నం కలుగుతోంది. వైసీపీ నేర ప్రవృత్తిని ప్రదర్శించడానికి చేసిన ర్యాలీ అని అర్థమవుతోంది. దీన్ని ప్రజలు కూడా అర్థం చేసుకోవా లి. పరామర్శ ముసుగులో ఇటువంటి విధ్వంసకర పనులు చేసే వారిని రైతు సోదరులు క్షమించరు. సమాజంలో తమ మనోభా వాలు దెబ్బతిన్నాయని మహిళలు, వారిని రక్షించబోయిన పోలీసు ల మీద రాళ్లు, చెప్పులు వేశారు. ఈ ర్యాలీలో అక్కడక్కడ రౌడీలను పెట్టి వారి చేత రాళ్లు వేయించారు. వైసీపీకి రైతుల సమస్యలు, ప్రజల సమస్యలపై చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు.

## చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలి

ప్రజాస్వామ్యంలో అత్యున్నత స్థానం కలిగినవి పార్లమెంటు, అసెంబ్లీ. జగన్ తన స్వార్థం కోసం, పదవీ కాంక్షతో రాజ్యాంగ బద్ధమైన అసెంబ్లీకి రారు. ప్రజల సమస్యలు ప్రస్తావించరు. ఒకవేళ రైతుల సమస్యలు, రాష్ట్ర ప్రజల సమస్యలపై చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలి. తప్పులుంటే ప్రభుత్వాన్ని నిల దీయాలి. ప్రభుత్వం నుంచి సమాధానం కోసం ప్రయత్నించాలి. అంతేకానీ ఇలా అసెంబ్లీకి రాకుండా ఉండడం తప్పు. బాధ్యత గల ప్రతిపక్షం అలా చేయదు. అసెంబ్లీలో ప్రజల సమస్యలు చర్చించిన ప్రజా ప్రతినిధులను ప్రజలు ప్రశంసిస్తారు. ప్రతిపక్షం ప్రభుత్వాన్ని ఎలా, ఎవరు నిలదీస్తారో అని ప్రజలు



ఆసక్తిగా చూస్తుంటారు. ప్రజలే న్యాయ నిర్ణేతలు అని జగన్ గమనించాలి. జగన్ అకార ణంగా అసెంబ్లీని ఎగ్గొట్టారు. ఆయన రాకపోతే రాష్ట్రానికి నష్టం లేదు. జగన్ అసెంబ్లీలో ఉన్న అరగంట కూడా నాకు పదవి ఇవ్వ మని మాట్లాడుతూ విలువైన సభా సమయాన్ని వృథా చేశారు. జగన్ విద్యార్థుల సమస్యలపై ఒక్కసారైనా స్పందించారా? కూటమి ప్రభుత్వం ఈ ఏడాది కాలంలో దేశంలో ఎక్కడా లేని విధంగా తల్లి కి వందనం డబ్బులిచ్చింది. వైసీపీ నాయకులు గమ్యం లేని సంక్షే మ కార్యక్రమాలు చేశారు. మేము గమ్యం, లక్ష్యం, ఒక భవిష్యత్తు కు పునాది వంటి కార్యక్రమాలు చేస్తున్నాం. నేడు దాదాపు 34 వేల కోట్లు ఎన్టీఆర్ భరోసా, 67 లక్షల పైచిలుకు విద్యార్థులకు తల్లికి వందనం ఇచ్చాం. దీపం పథకం కూడా అందజేశాం. త్వర లో కొన్ని లక్షల మందికి అన్నదాత సుఖీభవ పథకం అందించ బోతున్నాం. ఫీజురీయింబర్స్‌మెంట్ ద్వారా విద్యార్థుల చదువుకు మంచి భవిష్యత్తును కల్పిస్తున్నట్లు చెప్పారు.

## రైతులకు అండగా ప్రభుత్వం

రైతుల పట్ల ఈ ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తోంది. వైసీపీ ప్రభుత్వం ఎగ్గొట్టిన రూ.16 వేల కోట్లు రైతులకు చెల్లించాం. రైతు లకు వ్యవసాయ పరికరాలు అందజేస్తున్నాం. వైసీపీ ప్రభుత్వం ప్రతి రైతుకు రూ.14 వేలు రైతు భరోసా ఇస్తే.. అన్నదాత సుఖీభవ పథకం కింద మేం రూ.20 వేలు ఇస్తున్నాం. రైతులను ఆదుకోవ డంలో కూటమి ప్రభుత్వం ఎవరికీ తీసిపోదు. ఈ రాష్ట్రంలో ఎటు వంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగడం లేదని వైసీపీ దుష్ప్రచారం చేస్తోంది. రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవనే అబద్ధాన్ని ప్రచారం చేస్తున్నారు. వైసీపీ నేర ప్రవృత్తి రాజకీయాలను నడుపుతోంది. రాష్ట్రానికి ఉన్న బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రభుత్వం శాంతి భద్రతలకు అత్యంత ప్రాధాన్యత నిస్తుంది. గతంలో అరాచక శక్తుల పీచమణచిన ప్రభుత్వం టీడీపీ. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అదేబాటలో నడుస్తోంది. గతంలో చంద్రబాబు పాలనలో హైదరాబాద్‌లో అల్లర్లకు తావులేకుండా చేశారు. అల్లర్లను రూపుమాపారు. హైదరాబాద్‌ను ఎంతో అభివృద్ధి చేశారు. వైసీపీ నాయకులు ఈ రాష్ట్రంలో విధ్వంసకర రాజకీ యాలను ప్రోత్సహిస్తున్నారు. శాంతియుత నిరసన చేస్తున్న మహిళ లపై దాడి చేసిన వైసీపీ మూకలు మానవత్వ హీనులు. వైసీపీ నాయకులు సంఘ విద్రోహ కార్యక్రమాలకు పాల్పడుతున్నారు. ఈ ప్రభుత్వం దీన్ని చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.

# తల్లికి వందనంతో మాట నిలుపుకున్నాం



- ప్రజా సంక్షేమమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యం
- ఎన్నికల హామీలన్నీ అమలు చేసి చూపిస్తాం
- రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్‌గా చేయడమే లక్ష్యం
- జగన్‌రెడ్డిలా మాట మార్చడం తెలియదు
- మహిళలపై వ్యాఖ్యలు జగన్ స్క్రిప్ట్ ప్రకారమే
- మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల

మచిలీపట్నం (చైతన్యరథం): ఎన్ని ఇబ్బందులున్నా, ఎన్ని కష్టా లున్నా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందు కువెళుతుందని, అందుకు నిదర్శనమే తల్లికి వందనం పథకమని ఎక్సైజ్ మంత్రి మంత్రి కొల్లు రవీంద్ర, కొనకళ్ల నారాయణరావు అన్నారు. ఈ మేరకు మచిలీపట్నంలోని తెలుగుదేశం పార్టీ కార్యా లయంలో మీడియాతో మాట్లాడారు. స్కూళ్లు తెరిచే నాటికి ఎంత మంది పిల్లలుంటే అంతమందికీ రూ.15 వేలు ఇస్తామన్న హామీ మేరకు పథకం అమలు చేసి చూపించామని వివరించారు. గతం లో జగన్‌రెడ్డి ఎన్నికల్లో ఓట్లు వేయించుకుని గెలిచాక కోతలు పెట్టి దగా చేశాడని మండిపడ్డారు. కానీ నేడు దాదాపు 67 లక్షల మం దికి తల్లికి వందనం పథకాన్ని అమలు చేశాం.. స్కూళ్లను మోడల్ స్కూళ్లుగా మార్చి విద్యావిధానంలో మార్పులు తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం. విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులు ఉండేలా నియామకాలకు శ్రీకారం చుట్టాం. తాజాగా పదో తరగతి పరీక్షల్లో ప్రభుత్వ స్కూళ్లు సాధించిన ఫలితాలు ప్రభుత్వ పాలనకు నిదర్శనమన్నారు. రాష్ట్రాన్ని నాలెడ్జ్ కేంద్రంగా మార్చాలని ముఖ్య మంత్రి ఆలోచనలకు అనుగుణంగా ఫలితాలొచ్చాయని తెలిపారు. తల్లికి వందనం పథకంలో అత్యధిక లబ్ధిదారులు పేదలే కావడం సంతోషకరమన్నారు. ఏ విద్యార్థి కూడా ఆర్థిక సమస్యలతో చదువు కు దూరం కాకూడదనే లక్ష్యంతోనే ప్రతి బిడ్డకీ ఇస్తామన్నాం. ఇచ్చి చూపించాం. పారదర్శకమైన పాలన చూసి ఓర్వలేక కూటమి ప్రభుత్వంపై జగన్‌రెడ్డి కుట్రలు చేస్తున్నాడని ధ్వజమెత్తారు. ప్రపం చంలో ఎక్కడా లేని విధంగా మద్యంలో వేల కోట్ల కుంభకోణం చేశారు. విచారణ చేస్తున్న అధికారులు, పోలీసులను బెదిరించి ఏం చేయాలనుకుంటున్నారో జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలి. మహిళలపై జగన్‌రెడ్డి, రౌడీ మూకలు అనుసరిస్తున్న విధానాలే వారి మనస్తత్వానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో మోటమ ర్రి బాబాప్రసాద్, గోపు సత్యనారాయణ, బత్తిన దాస్, కుంచె నాని, మాదివాడ రాము,ఇలియాస్ పాషా, లాగిశెట్టి స్వామి, కాగిత గోపా లరావు, పల్లపాటి సుబ్రహ్మణ్యం, కాగిత వెంకటేశ్వరరావు, వంక వెంకటేశ్వరరావు, అన్నం ఆనంద్, లంకెశెట్టి నీరజ, కర్రెడ్ల సుశీల, పి.వి.ఫణికుమార్, చిల్లిముంత ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

# నీట్‌లో గురుకుల విద్యార్థులకు ర్యాంకర్లు

**- మంత్రి డోలా అభినందనలు**



అమరావతి (చైతన్యరథం): నీట్‌లో అర్హత సాధించిన అంబేద్కర్ గురుకులాల విద్యార్థులను రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి ఆదివారం ఒక ప్రకటనలో అభి నందించారు. 143 మంది గురుకులాల విద్యార్థులు నీట్‌లో అర్హత సాధించగా వీరిలో 32 మందికి ఎంబీబీఎస్ విద్యార్థులకు సీట్లు దక్కే అవకాశం ఉందని తెలిపారు. దేశస్థాయి పరీక్షలో గురుకుల విద్యార్థులు ప్రతిభ చాటారన్నారు. పేదింటి బిడ్డలు డాక్ట రు, ఇంజ నీర్లు కావాలన్నదే సీఎం చంద్రబాబు స్వప్నమన్నారు. గురుకులాల్లో జేఈఈ, నీట్ కోచింగ్ సెంటర్లు 3 నుంచి ఈ ఏడాది 10కి పెంచి నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న అవ కాశాలను అందిపుచ్చుకుని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానా లకు చేరుకోవాలని ఆకాంక్షించారు. నాడు జగన్ నాన్నకు ఇంధ నం పేరుతో నకిలీ మద్యంతో పేదల నుంచి వేల కోట్లు దోపిడీ చేస్తే..నేడు చంద్రబాబు తల్లికి వందనం పేరుతో పేద విద్యార్థు లకు రూ.10 వేల కోట్లు ఇచ్చారని తెలిపారు.



# యోగా భారతీయ సాంప్రదాయం: మంత్రి డోలా


- 21న విశాఖలో యోగాంధ్ర
- ప్రజలు భాగస్వాములు కావాలి
- పాకల బీచ్‌లో యోగాసనాల కార్యక్రమం





సింగరాయకొండ(చైతన్యరథం): ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంతో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 21న రాష్ట్ర వ్యాప్తంగా ఒక లక్ష ప్రదేశాల్లో యోగా కార్యక్ర మాలు నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి పేర్కొన్నారు. "యో గాంధ్ర- 2025" మాసోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం సింగరాయకొండ మండలం పాకల బీచ్‌లో ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమాన్ని కలెక్టం తమీమ్ అన్సారియా, ఎస్పీ దామోద ర్, జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణలతో కలిసి ప్రారంభించి యోగా సనాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ యోగా భారతీయ సంస్కృతిలో భాగమని, దీనిని మనందరం ఆచరించాలని కోరారు. వన్ ఇయర్...వన్ హెల్త్ పేరుతో నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్య క్రమాల్లో ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొనాలన్నారు. యోగాంధ్ర క్యాంపెయిన్‌లో భాగంగా జిల్లాలో నాలుగు పర్యాటక ప్రాంతా ల్లో యోగ కార్యక్రమాలు నిర్వహించాలని నిర్దేశించగా ఇప్పటికే గుండ్లకమ్మ ప్రాజెక్టు, త్రిపురాంతకం దేవస్థానం, కొత్తపట్నం బీచ్ వద్ద కార్యక్ర మాన్ని జరుపుకోవడం జరిగిందని వివరించారు. ఇందులో భాగం గా పాకల బీచ్‌లో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. విశాఖపట్నంలో 21న నిర్వహించే యోగా దినోత్సవంలో మోదీ పాల్గొంటారని, ఆ రోజున రాష్ట్ర వ్యాప్తంగా 2కోట్ల మంది ప్రజలు పాల్గొనేలా చర్యలు తీసుకోవడం జరుగు తుంద న్నారు. దీంతో పాటు 25 వేల మంది పిల్లలు 125 సూర్య నమస్కారాలు చేయబో తున్నారని వివరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# అమ్మఒడిలో జగన్‌రెడ్డి మోసం బట్టబయలు

- గణాంకాలతో సహా ఆధారాలు బయటపెట్టిన స్వచ్ఛాంధ్ర ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్
- ఐదేళ్లకు ఇవ్వాల్సింది రూ.50,000 కోట్లు.. ఇచ్చింది కేవలం రూ.23,877 కోట్లే
- రూ.26 వేల కోట్ల పైనే తల్లులకు ఎగనామం
- లబ్ధిదారుల సంఖ్యలోనూ భారీగా కోత విధించారు
- 2021లో 44,48,865 లబ్ధిదారులు ఉంటే.. 2023 నాటికి 42,61,965 మందిని చేశారు
- తల్లికి వందనం పథకం అమలుతో సీఎం చంద్రబాబు మాట నిలుపుకున్నారు
- ఎంతమంది పిల్లలున్నా నగదు జమ చేస్తున్నారు
- 67,27,164 మంది బిడ్డలకు నిధుల విడుదల
- గతం కంటే 25 లక్షల మందికి అదనంగా మేలు
- కూటమి ప్రభుత్వం నేడు రూ.8,745 కోట్లు వేస్తే.. జగన్ చివర విడతలో వేసింది రూ.5,540 కోట్లే
- అంటే లోకేష్ నాయకత్వంలో తల్లికి వందనానికి గతం కంటే 58 శాతం అధికంగా నిధులు
- రూ.3,205 కోట్లు అదనంగా కేటాయించారు
- లోకేష్ సవాల్‌ను స్వీకరించే ధైర్యం వైసీపీ పార్టీలో ఎవరికీ లేదు
- ఆరోపణలను నిరూపించలేక పారిపోయారు
- చట్టపరమైన చర్యలను ఎదుర్కోవాల్సిందే
- రాష్ట్ర ప్రజలు వాస్తవాలు గ్రహించాలి




మంగళగిరి (చైతన్యరథం): అమ్మఒడి పేరుతో తల్లులకు జగన్‌రెడ్డి చేసిన దగాను స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టా భిరామ్ బట్టబయలు చేశారు. మంగళగిరి టీడీపీ జాతీయ కార్యాల యంలో ఆదివారం విలేకరుల సమావేశంలో అమ్మఒడి పథకం కింద జగన్ చేసిన మోసం, కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం కింద అదనంగా ఇస్తున్న నిధుల వివరాలను గణాంకాలతో సహా ప్రజల ముందుంచారు. ఈ సందర్భంగా పట్టా భి మాట్లాడుతూ వైసీపీ నాయకులు, జగన్‌రెడ్డి కొన్నిరోజులుగా తల్లికి వందనం పథకం అమలుపై అనేక రకాలుగా బురద జల్లుతూ ప్రజలను మభ్యపెడుతున్నారు. చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం నిజాయి తీగా ఎంతమంది బిడ్డలుంటే అంతమందికి రూ.15 వేలు చొప్పున తల్లికి వందనం పేరుతో తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. పథకా నికి రూ.10,090 కోట్లకు పైగా నిధులు విడుదల చేశారు. 67,27,164 మంది బిడ్డలకు తల్లికి వందనం పథకం అమలయ్యే లా చర్యలు తీసుకున్నారు. అయినా వైసీపీ నాయకులు నిస్సిగ్గుగా దానిపై బురద జల్లుతున్నారని ధ్వజమె త్తారు.

## సవాల్‌ను స్వీకరించకుండా పారిపోయారు

పాఠశాలల అభివృద్ధి కోసం ప్రభుత్వం కొంత నిధులు జమ చేస్తుంటే ఆ డబ్బులు లోకేష్ అకౌంట్లోకి వెళ్లాయని అకారణంగా బురదజల్లే కార్యక్రమం చేపట్టారు. ఆధారాలతో రుజువు చేయండి..లేకుంటే బహిరంగ క్షమాపణ కోరాలని లోకేష్ సవాల్ విసిరారు..క్షమాపణ కోరకపోతే చట్టపరమైన చర్యలుంటాయని చెప్పారు..ఇప్పటివరకు ఎవరూ సవాల్‌ను స్వీకరించలేదు. దీంతో వారికి దమ్ము, ధైర్యం లేదని రుజువైంది. ఇచ్చిన సమయం ముగి సింది..ఆరోపణలు చేసినప్పుడు ఆధారాలు ఉండాలి.. లోకేష్ విసిరిన సవాల్‌ను స్వీకరించకుండా బులుగు ముఠా ఎక్కడ దాక్కు న్నారు? జగన్ ండ్డి తాడేపల్లి ప్యాలెస్, బెంగళూరు ప్యాలెస్, ఇడుపు లపాయి ప్యాలెస్‌లలో ఎక్కడ దాక్కున్నారో తెలియదు.. చేతిలో అవి నీతి పత్రిక, బురద ఛానల్ ఉన్నాయి కదా అని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. జరుగుతున్న మంచిపనికి సహకరించక పోగా బురద జల్లుతున్నారు. తీసుకోబోయే చట్టపరమైన చర్యలకు జగన్ సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు.

## జగన్‌రెడ్డి ఐదేళ్లలో ఇచ్చింది రూ.23,877 కోట్లే

జగన్‌రెడ్డి గతంలో రాష్ట్రంలోని తల్లులందరినీ మోసం చేశాడు. ఎన్డీయే ప్రభుత్వం చంద్రబాబు సారథ్యంలో ప్రతి బిడ్డకూ న్యాయం చేస్తోంది. కూటమి నాయకులు వైసీపీ నాయకుల్లాగా నిరాధార ఆరోపణలు చేయరు. గతంలో జగన్, భారతీరెడ్డిలు 2019లో ఇం టింటికి వెళ్లి ఒక బిడ్డను బడికి పంపితే రూ.15 వేలు, ఇద్దరిని పంపితే రూ.30 వేలు, ముగ్గురికి రూ.45 వేలు ఇస్తామని చెప్పి తర్వాత వారిని దగా చేశారు. అర్హులైన 67,27,164 మంది విద్యార్థులకు సంవత్సరానికి రూ.15 వేలు చొప్పున ప్రతి సంవత్స రం రూ.10 వేల కోట్ల చొప్పున ఐదేళ్లకు రూ.50 వేల కోట్లు జగ న్‌రెడ్డి తల్లుల ఖాతాల్లో వేయాల్సి ఉండగా వేసింది 2020లో రూ. 6349 కోట్లు, 2021లో రూ.6228 కోట్లు, 2022లో రూ.5715 కోట్లు, 2023లో రూ.5540 కోట్లు, 2024 జనవరిలో కేవలం రూ.45 కోట్లు జమ చేశారు. మొత్తంగా జగన్‌రెడ్డి ఇచ్చింది కేవలం రూ.23,877 కోట్లు. 2019 ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకా రం ఐదేళ్లకు రూ.50 వేల కోట్లు ఇవ్వాల్సి ఉండగా రూ.23,877 కోట్లు మాత్రమే ఇచ్చారు. అంటే సుమారు రూ.26 వేల కోట్లు తల్లులకు ఎగనామం పెట్టి ఈ రోజు ఏ ముఖం పెట్టుకుని తల్లికి వందనం గురించి మాట్లాడుతున్నారు? అని ప్రశ్నించారు.

## ఇచ్చిన దాంట్లోనూ కోతలు

ఇచ్చిన దాంట్లో కూడా ప్రతిసంవత్సరం తగ్గించుకుంటూ పోయా రు. జగన్ కోతల మాస్టర్. ఇస్తానన్నది ఇవ్వకుండా పథకం అమ లు చేసినప్పటి నుంచి తగ్గించుకుంటూ వచ్చాడు. మొత్తం ఇచ్చింది 23,877 కోట్లు మాత్రమే ఇచ్చారు. టాయిలెట్స్ మెయింటెనెన్స్ పేరుతో కోతలు పెట్టారు. ప్రతి సంవత్సరం కొన్ని వందల కోట్లు కోత పెట్టారు. రాష్ట్రంలోని పాఠశాలలను ఏ మాత్రం అభివృద్ధి చేయలేదు. 2021లో జగన్‌రెడ్డి రెండో విడత అమ్మఒడికి 6,673 కోట్లకు జీవో విడుదల చేసి మళ్లీ రూ.445 కోట్లు కోత పెట్టి రూ.6228 మాత్రమే కోట్లు మాత్రమే ఖాతాల్లో వేశారు. తిరిగి మూడో విడత కూడా రూ.6,593 కోట్లకు జీవో ఇచ్చి ఇందులో రూ.880 కోట్లు కటింగ్ పెట్టి రూ.5,715 కోట్లు ఖాతాల్లో జమ చేశారు. నాల్గవ విడత రూ.6,393 కోట్లకు అమ్మఒడి జీవో ఇచ్చి రూ.853 కోట్లు కోత పెట్టి రూ.5,540 కోట్లు ఇచ్చాడు. ఈ విధంగా మొత్తం అమ్మఒడి పథకంలో కోతలన్నీ కలిపి రూ.2,178 కోట్లు కోత పెట్టాడు. నిజాయితీగా, పారదర్శకంగా ఈ డబ్బును పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి, టాయిలెట్ల మెయింటెనెన్స్‌కు ఖర్చు చేసి ఉంటే ఏ ఇబ్బందేమీ కలిగేది కాదు.. కానీ ఈ విధంగా కాకుండా పూర్తిగా పక్కదారి పట్టించి జగన్‌రెడ్డి మాయం చేశాడని గణాంకాలతో వివరించారు.

## లబ్ధిదారుల సంఖ్యను తగ్గించారు

లబ్ధిదారుల సంఖ్యను కూడా భారీగా తగ్గించుకుంటూ వచ్చా డు. అమ్మఒడి కింద 2020 మొదటి విడత కింద 42.8 లక్షల మంది విద్యార్థులకు ఇచ్చి 2021 రెండో విడతకు విద్యార్థుల సంఖ్యను 44.4 లక్షలకు పెంచినట్లే పెంచి తిరిగి 2022 మూడ వ విడతకు 43.96 లక్షలకు కుదించాడు. అంటే రెండవ విడత కంటే మూడో విడతకు వచ్చేసరికి 52,500 మంది విద్యార్థుల సంఖ్యను తగ్గించాడు. అదేవిధంగా జూలై 2023 నాల్గవ విడత, చివరి విడత అమ్మఒడికి వచ్చేసరికి విద్యార్థుల సంఖ్యలో ఇంకా కోత పెట్టి 42.6 లక్షలకు పరిమితం చేశాడు. అంటే మూడో విడత విద్యార్థుల సంఖ్యతో పోలిస్తే నాల్గో విడత అమ్మఒడికి వచ్చేసరికి 1.34 లక్షల మంది విద్యార్థులకు కోత పెట్టాడని ఆధారాలతో వివరించారు.

## 24.67 లక్షల మందికి అదనంగా తల్లికి వందనం

కానీ, నేడు చంద్రన్న ప్రభుత్వం నారా లోకేష్ సారథ్యంలో 2025 జూన్ 12న 67.27 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేసింది. అంటే జగన్‌రెడ్డి 2023లో చివరగా ఇచ్చిన అమ్మఒడి విద్యార్థుల సంఖ్య కంటే 24.67 లక్షల మంది విద్యార్థులకు అదనంగా తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తున్నాం. ఇంతమంది విద్యార్థులను గతంలో జగన్ మోసం చేస్తే నేడు మేము వారికి న్యాయం చేస్తున్నాం. జగన్ చివరి విడత అంటే 2023 జూలైలో అమ్మఒడి పథకానికి రూ.6,393 కోట్లకు జీవో ఇచ్చి రూ.853 కోట్లు మెయింటెనెన్స్ కు తీసుకొని (ఆ డబ్బులు ఎటు పోయాయో తెలియదు) కేవలం రూ.5,540 కోట్లు తల్లుల ఖాతాల్లో వేశాడు. కానీ మన చంద్ర న్న ప్రభుత్వం ఈ జూన్ 12న తల్లికి వందనం పథకానికి రూ.10,090 కోట్లు విడుదల చేసి దానిలో స్కూల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చ ర్‌కు రూ.1345 కోట్లు జిల్లా కలెక్టర్ల అకౌంట్‌లలో వేయడం జరిగింది. రూ.8745 కోట్లు నేరుగా తల్లుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది అంటే గతంలో జగన్‌రెడ్డి ఇచ్చిన దానికంటే ఒకే సారి 58 శాతం పెంచి రూ.3,205 కోట్లు అదనంగా రూ.8,745 కోట్ల రూపాయలు నేడు తల్లుల ఖాతాల్లో జమచేసి 67.27 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూర్చినట్లు వివరిం చారు.

## పేటీఎం బ్యాచ్ సమాధానం చెప్పాలి

జగన్‌లాగే ప్రతి ఏడాది కోతలు పెట్టలేదు. కోతలు పెట్టటం, మోసం చేయడం మాకు చేతకాదు. దీనికి పేటీఎం బ్యాచ్ సమా ధానం చెప్పాలి. ఒక్కరే సంతానం కలిగిన 18.55 లక్షల మంది తల్లులు, ఇద్దరు పిల్లలు కలిగిన 14.55 లక్షల మంది తల్లులకు, , ముగ్గురు పిల్లలున్న 2.10 లక్షల మంది తల్లులకు, నలుగురు పిల్లలు కలిగిన 20 వేల మంది తల్లులకు నేడు లబ్ధి చేకూర్చి వారిలో చంద్రబాబు ఆనందం నింపారు. వైసీపీ పాలనలో పిల్లల్లో ఏ బిడ్డకు నేను చదివించుకోవాలనే సతమతమయ్యే పరిస్థితి ఉండేది..కానీ నేడు చంద్రన్న ప్రభుత్వం 67 లక్షల మంది విద్యా ర్థులకు లబ్ధి చేకూర్చి తల్లులకు తల్లికి వందనం పథకం ద్వారా నిజమైన సంతోషాన్ని కలిగిస్తుంటే జగన్‌రెడ్డికి కడుపు మంట. ప్రజలు సంతోషంగా ఉంటే జగన్‌కు పట్టదు. అందుకే జగన్‌ను సైకో జగన్ అంటారు. నిర్మాణాత్మ కమైన ప్రతిపక్ష పాత్ర పోషించి ఉంటే ప్రశంసించి ఉండేవాడి వి.. హుందాతనం జగన్ డీఎన్ఏలోనే లేదు. రాష్ట్ర ప్రజలు వాస్తవాలు గ్రహించాలని సూచించారు.

చైతన్యరథం

# 67 లక్షల మందికి తల్లికి వందనం రికార్డ్

## వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు టెక్కలిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన





(శ్రీకాకుళం(చైతన్యరథం): తల్లికి వందనం పథకం కింద 67 లక్షల మంది పైనే లబ్ధిదారుల ఖాతాలో నగదు జమ చేసి చంద్రబాబు వారి కళ్లలో ఆనందం నింపారని వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. టెక్కలి నియోజకవర్గం రావివలస పంచాయతీ పరిధిలో రూ.11.28 కోట్లతో అభివృద్ధి పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదేళ్లూ పల్లెల అభివృద్ధిని పూర్తి గా వదిలేసింది.. హామీలకే పరిమితమైంది.. కనీస మౌలిక సదుపా యాలు కల్పించకపోవడంతో ప్రజలు కష్టాలు పడ్డారని విమర్శిం చారు. గ్రామాలు అభివృద్ధి దిశగా నడిపేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. తల్లికి వందనం పథకం అమలు చేసి 67 లక్షల మంది లబ్ధిదారులకు ఖాతాలో నగదు జమ చేశామని చెప్పారు. తల్లికి వందనం అమలు కూటమి ప్రభుత్వం ఘనత అన్నారు.

సూపర్‌సిక్స్ హామీల్లో ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్న క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం–2 పథకాలు అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా పాఠశాలలు తెరిచిన రోజే, పిల్లలకు కొత్త పుస్తకాలు, యూనిఫారం, బెల్ట్, బూట్లు, సాక్సులు పిల్లలకు అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం రావివలస గ్రామ ప్రధాన వీధిలో రూ.80 లక్షలు, దామోదరపురంలో రూ.90 లక్షలు, చిన్న నారాయణ పురంలో రూ.60 లక్షలతో సీసీ రహదారులు, కాలువలు నిర్మాణ పనులు చేపట్టేందుకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా పాత కాలనీలో రూ.51 లక్షలు, కొత్త కాలనీలో రూ.60 లక్షలతో కాలు వల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నౌపడ– రహ దారి నుంచి చిన్ననారాయణపురం గ్రామానికి ఇరువైపుల రక్షణ గోడల నిర్మా ణం కోసం రూ.1.50 కోట్లతో సీసీ రోడ్డు, రూ.50 లక్షలతో కల్వ ర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. చిన్ననారాయణపురం ఎస్సీ కాలనీలో రూ.50 లక్షలతో రహదారి, రూ.30 లక్షలతో శ్మశానవాటికకు మార్గం, రావివలస, దామోదరపురం, చిన్ననారా యణపురం గ్రామాల్లో శ్మశానవాటికల అభివృద్ధికి రూ.75 లక్షలు, రావివలస నుంచి ఎండలమల్లికార్జున స్వామి దేవస్థానానికి రూ.3 కోట్లతో రహదారి, కొత్తకాలనీలో అంగన్వాడీ కేంద్రం నిర్మాణానికి రూ.12 లక్షలు, డ్వాక్రా భవనం నిర్మాణానికి రూ.30 లక్షలతో పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ స్వప్న ల్ దినకర్ పుండ్కర్, ఆర్డీవో కృష్ణమూర్తి, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్‌లో మరో మైలురాయి

**- మూడో బ్లాస్ట్ ఫర్నేస్ పునఃప్రారంభం**

**- పూర్తిస్థాయి ఉత్పత్తికి మార్గం సుగమం**



విశాఖపట్నం: విశాఖ స్టీల్ ప్లాంట్ మూడో బ్లాస్ట్ ఫర్నేస్ పునః ప్రారంభమైంది. దీంతో స్టీల్ ప్లాంట్లో పూర్తిస్థాయి ఉత్పత్తికి మార్గం సుగమమైంది. స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణలో ఇదో మైలురాయని కేంద్రమంత్రి శ్రీనివాస్‌వర్మ ట్వీట్ చేశారు. ఇప్పటికే రెండు బ్లాస్ట్ ఫర్నేస్‌లు వందశాతం సామర్థ్యంతో పనిచేస్తున్నాయ న్నారు. ప్రధా న మంత్రి నరేంద్రమోదీ సహకారంతో కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి నేతృత్వంలో స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ కోసం చేసిన కృషికి ఇప్పుడు ప్రతిఫలం లభించిందని పేర్కొన్నారు.

## తల్లికి వందనంతో ఆనందం నింపారు

**- 67 లక్షల మందికి లబ్ధి ఒక రికార్డ్**

**- జగన్‌రెడ్డి అమ్మఒడి పేరుతో దగా చేశారు**

**- టీడీపీ మైనారిటీ సెల్ కార్యదర్శి మహమ్మద్‌నూర్**



అమరావతి (చైతన్యరథం): సంక్షేమ పథకాలు అమలు చేయ డంలో టీడీపీ పెట్టింది పేరని రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి మహ మ్మద్ నూర్ తెలిపారు. నాడు అన్న ఎన్టీఆర్ కిలో రెండు రూపా యల బియ్యంతో సంక్షేమ పథకం తెచ్చి చరిత్ర సృష్టిస్తే.. నేడు కూటమి ప్రభుత్వం తల్లికి వందనం అనే సంక్షేమ పథకాన్ని అమ లు చేసి చంద్రబాబు చరిత్ర సృష్టించారు. సూపర్‌సిక్స్ పథకంలో భాగంగా ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వంద నం అనే సంక్షేమ పథకాన్ని అమలు చేసి చూపించారు. ఆనాడు జగన్ ప్రభుత్వం నాలుగేళ్లలో వేసిన అమ్మఒడి..ఈరోజు కూటమి ప్రభుత్వం ఒకే సంవత్సరంలో తల్లికి వందనం కింద వేసి చూపిం చి తల్లుల కళ్లల్లో ఆనందాన్ని నింపారని పేర్కొన్నారు. ఒక్కొక్కటి గా సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే బులుగు బ్యాచ్ కూటమి ప్రభుత్వంపై విషం కక్కుతుందని మండిపడ్డారు. గత వైసీపీ పాలనలో ఒకరికి రూ.13 వేలే ఇచ్చారు..అంటే 2000 జగన్ జేబులోకి పోయాయా? లేదంటే తాడేపల్లి ప్యాలెస్‌కు పోయా యా అని ప్రశ్నించారు? జగన్‌రెడ్డి 47 లక్షల మందికి ఇస్తే చంద్ర బాబు 67 లక్షల మందికి కుటుంబంలో ఎంతమంది ఉంటే అంతమంది పిల్లలకు వేసి చరిత్ర సృష్టించారని తెలిపారు. ఇప్పటి కైనా వైసీపీ నాయకులు తప్పుడు ఆరోపణలు మానుకోవాలని హితవుపలికారు.

# సత్య స్వరూప మార్గం.. యోగం!

యోగా ప్రాధాన్యతను ఎంతో ముందు గుర్తించిన కొద్దిమంది రాజకీయ నాయకుల్లో సీఎం చంద్రబాబు ఒకరు. ఆరోగ్యానికి దివ్య ఔషధమైన యోగాని ప్రతి ఒక్కరూ తమ జీవన మార్గంలో అభ్యసించాలన్నదే సీఎం చంద్రబాబు ఆకాంక్ష. 1987 స్వర్గీయ నందమూరి తారకరామారావు యోగాకి గుర్తుంపునిస్తూ 1987లో 'ఆంధ్రప్రదేశ్ యోగాధ్యయన పరిషత్'ను స్థాపించారు. పరిషత్ అభివృద్ధికి చంద్రబాబు 1999లో ఒక మాస్టర్ ప్లాన్‌కి ఆమోదం తెలిపారు. ఇప్పుడు ఆరోగ్య, ఆనంద ఆంధ్రప్రదేశ్ వైపు అడుగులు వేయాలనే దృఢ సంకల్పంతో సీఎం చంద్రబాబు.. జూన్ 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని ఛాలెంజ్‌గా తీసుకున్నారు. అసాధారణ యోగా విన్యాసంతో గ్లోబల్ రికార్డు నెలకొల్పాల న్నది ఆయన ఆకాంక్ష. మన పూర్వీకులు మనకు అందించిన వారసత్వ సంపద యోగా అన్న విషయాన్ని ప్రపంచానికి మరోసారి చాటిచెప్పడానికి చంద్రబాబు సిద్ధమయ్యారు. యోగాంధ్ర–2025ను ఆచరించేలా విశ్వ వ్యాప్తంచేసి ప్రపంచ ప్రజలు సుఖ సంతోషాలతోపాటు రాష్ట్రంలో ప్రజలు ఆరోగ్యవంతులుగా తయారు కావడానికి సీఎం చంద్రబాబు ఒక బృహత్తర యజ్ఞాన్ని చేపట్టారు. గతంలోనూ పార్టీ ముఖ్యులందరికీ జగ్గీ వాసుదేవ్ ఆధ్వర్యంలో మెగా శిక్షణ ఇప్పించారు చంద్రబాబు. జూన్ 21న విశాఖలో ఆర్‌కే బీచ్‌నుంచి భీమిలి వరకు 26కిలోమీటర్ల పరిధిలో 247 కంపార్ట్‌మెంట్‌లలో 5లక్షల మందితో నిర్వహించనున్న యోగా కార్యక్రమం ప్రపంచ రికార్డు సృష్టించనుంది. రాష్ట్రంలో కనీసం రెండుకోట్ల మంది యోగాలో ప్రవేశించేలా అవగాహన, శిక్షణ కార్యక్రమాలు చేపట్టింది ప్రభుత్వం. ప్రస్తుత బిజీ జీవితంలో మనం మనపై నియంత్రణ సాధించాలంటే యోగా అద్వితీయ ప్రయోగం. ప్రశాంతత, ఏకాగ్రత, శారీరక, మానసిక ప్రశాంత కోసం యోగాను అనుసరించి, ప్రభుత్వం చేపట్టిన యోగా కార్యక్రమంతో యోగాంధ్రగా రాష్ట్రానికి ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు వచ్చేలా కృషి చేయాల్సిన బాధ్యత అందరిదీ. నేడు మానవుడి ఆధునిక జీవన శైలిలో ఒత్తిడి, మానసిక ఆందోళనలు సర్వ సాధారణంగా మారిపోయాయి. ఈ నేపథ్యంలో అంతర్గత శాంతికి, శారీరక ఆరోగ్యానికి యోగా ఒక దివ్యౌషధంగా నిలుస్తోంది. ఎన్ని మందు లువాడినా తగ్గని మొండి జబ్బులు కూడా యోగాతో సాధ్యమౌతున్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయి. ప్రాచీన భారతదేశపు ఆధ్యాత్మిక వారసత్వంగా ఆవిర్భవించిన యోగా, నేడు ప్రపంచవ్యాప్తంగా 177 దేశాలకుపైగా మిలియన్లమంది జీవితాల్లో విడదీయరాని బంధంగా మారింది. విశాఖలో జూన్ 21న అంతర్జాతీయ యోగా కార్యక్రమానికి దేశ ప్రధాని మోదీ హాజరవుతున్నారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరపాలన్న ఆలోచనను భారత ప్రధాని నరేంద్ర మోదీ 2014 సెప్టెంబర్ 27న ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో ప్రతిపాదించారు. 2014 డిసెంబర్‌లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 177 దేశాల మద్దతుతో జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినంగా ప్రకటించింది. ప్రధాని నరేంద్ర మోదీ సూచనమేరకు 2015 జూన్ 21నుంచి ఏటా ప్రభుత్వ ప్రమేయంతో యోగా కార్యక్రమాలు నిర్వ హిస్తున్నారు. అప్పటినుంచి ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది యోగా సాధన ప్రారంభించారు కూడా. ఇది భారతదేశానికి గర్వకారణం. విశాఖ లో జరిగే యోగా కార్యక్రమంలో 40 దేశాలకు చెందిన ప్రతినిధులు పాల్గొ ననున్నారు. యోగా కేవలం ఒక వ్యాయామ పద్ధతి కాదు, ప్రాచీన భారత దేశంలో ఏర్పడిన ఒక జీవన విధానం. ప్రపంచంలోని అనేక దేశాల్లో యోగా శిబిరాలు, ప్రజా కార్యక్రమాలు, స్కూళ్లు, యూనివర్సిటీలు, ప్రభుత్వ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. యోగా ద్వారా భారత దేశం తన సాంస్కృతిక శక్తిని ప్రపంచానికి పరిచయం చేసింది. అంత ర్జాతీయ యోగా దినోత్సవం ఒక ప్రత్యేకమైన అవకాశంగా నిలుస్తోంది. ప్రపంచమంతటా ఆరోగ్యమే మహాభాగ్యమనే సందేశాన్ని వ్యాపింపజేసే దినంగా.. భారతీయులుగా మనం గర్వించదగిన కార్యక్రమమిది. మన పూర్వీకులు అనుసరించిన ఈ అమూల్యమైన పద్ధతిని మనం జీవితంలో అమలుచేస్తే, శారీరకంగా, మానసికంగా సమతుల్యం సాధించవచ్చు. ఆరోగ్యానికి మార్గదర్శిని అయిన అంతర్జాతీయ యోగా దినోత్సవం ద్వారా ప్రపంచం భారతీయ సంప్రదాయాన్ని నేడు గౌరవిస్తుంది. మనం దానిని పాటించడమే దేశానికి గౌరవం, మనకు ఆరోగ్యం. యోగా ద్వారా ఆరో గ్యం, ఆనందం సాధ్యమని నిరూపించడంలో ఐదు కోట్ల తెలుగు ప్రజలు ముందుంటారని మరోసారి నిరూపించాల్సిన బాధ్యత ప్రజలపై ఉంది.

రైతులు, విద్యార్థులు, కార్మికులు ఇలా ప్రతివర్గాన్నీ యోగాంధ్రలో భాగంచేసే లక్ష్యంతోనే థీమ్ యోగా కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించారు. రాష్ట్రంలో కనీసం రెండు కోట్లమంది యోగాలో ప్రవేశించేలా అవగాహన, శిక్షణ కార్యక్రమాలు చేపట్టారు. ప్రతి ఒక్కరూ ఏదోక సమయంలో ఒత్తిడికి గురవుతుంటారు. ఒత్తిడినుంచి విముక్తి పొందాలంటే యోగ ఎంతో ఉపయోగపడుతుంది. యోగా మనిషి జీవితంలో ఒక భాగం కావాలి. సంపూర్ణ ఆరోగ్యం యోగాతోనే సాధ్యం. యోగా సాధనలో మానసిక సమస్యలు, శారీరక రుగ్మత నుంచి విముక్తి లభిస్తుంది. అందుకే ప్రజలకు యోగాపై అవగాహన కలిగించి అందరూ ప్రతి రోజూ యోగా చేసేలా ప్రణాళికలు రూపొందించుకోనే విధంగా శిక్షణా కార్యక్రమాలు చేపట్టింది కూటమి ప్రభుత్వం. యోగాంధ్రకు ప్రజలనుంచి విశేష స్పందన లభిస్తుంది. కార్యక్రమంలో తమ వివరాలను భారీగా నమోదు చేసుకుంటున్నారు. పశ్చిమ దేశాల్లో కూడా యోగా మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యమిచ్చే మార్గంగా చెలామణి అవుతోంది. యోగాంధ్రా– యోగములో నిపుణుడైన ఆంధ్రుడు. యోగం వేదకాలం నుంచే ఉన్నది. యోగ ప్రయోజనాలు శారీరకంగా శక్తి, స్థైర్యం, మన్నిక పెరుగుతుంది. శ్వాసకోశ, జీర్ణకోశ వ్యవస్థ బాగుంటుంది. మానసికంగా ఒత్తిడిని తగ్గిస్తుంది. మానసిక శాంతి, ఏకాగ్రత పెరుగుతుంది. నిద్ర సమస్యలు తగ్గుతాయి. ఆధ్యాత్మికంగా అంతర్గత శక్తిని చైతన్యం చేస్తుంది. ధ్యానానికి గేట్‌వే, ఆత్మపరిశుద్ధి, పరమాత్మ కలయిక దిశగా ప్రయాణం. ఆంధ్రప్రదేశ్‌లో యోగ అభివృద్ధి, విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి ప్రాంతాల్లో అనేక యోగా శిక్షణా కేంద్రాలున్నాయి. ప్రభుత్వం ఆధ్వర్యంలో పాఠశాల విద్యలో యోగాన్ని ప్రవేశపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయి. విశాఖలో అంతర్జాతీయ యోగా శిక్షణా శిబిరాలు, స్థానిక సంస్థలు ప్రజలలో యోగంపై అవగాహన పెంచుతున్నాయి. శారీరక, మానసిక, ఆధ్యాత్మిక వికాసానికి ఇది ఒక దివ్యమైన మార్గం. ఆధునిక జీవనశైలిలో ఒత్తిడిని అధిగమించాలంటే యోగం ఒక శక్తివంతమైన ఆయుధం. ప్రతి ఒక్కరూ దీన్ని జీవితంలో భాగం చేసుకోవాలి. యోగం అనేది కేవలం దేహదారుఢ్యానికి మార్గం కాదు, అది జీవనశైలికి మార్గదర్శిని. ఆధునిక జీవితంలో ఒత్తిడి, అనారోగ్యాలు అధికమవుతున్న ఈ తరుణంలో యోగం మనకు అంతర్గతశక్తిని, బాహ్య ఆనందాన్నిచ్చే అపూర్వమైన మార్గం. ప్రతి ఒక్కరూ దీన్ని జీవితంలో భాగం చేసుకోవాలి.

**- నీరుకొండ ప్రసాద్**

# అన్నదాతలకు అండగా సకాలంలో సాగునీరు

**సంక్షేమం, వ్యవసాయానికి కూటమి ప్రాధాన్యత, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమ వెల్లడి**
**తూర్పు డెల్టా కాలువలకు నీటి విడుదల, పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యే మండలి**

విజయవాడ, (చైతన్యరథం): రైతులకు సకాలంలో సాగునీరు అందిస్తూ వారి సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. కృష్ణా తూర్పు హెడ్ రెగ్యులేటర్ వద్ద ఆదివారం కృష్ణా తూర్పు డెల్టా కాలువలకు నీటిని విడుదల చేసే కార్యక్రమానికి కలెక్టర్ లక్ష్మీశ, ప్రభుత్వ విప్‌లు, శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, యార్లగడ్డ వెంకట్రావు, అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పూజా కార్యక్రమం అనంతరం కృష్ణా తూర్పు డెల్టాకు నీటిని విడుదల చేశారు. రైవస్ కాలువకు 700, బందరు కాలువకు 300 మొత్తంగా 1000 క్యూసెక్కుల నీటిని ప్రకాశం బ్యారేజీ నుండి విడుదల చేశారు. అనంతరం ప్రభుత్వ విప్ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఎప్పుడు అధికారంలోకి వచ్చినా కృష్ణా డెల్టాను కాపాడుకుంటూ సరైన సమయంలో, సకాలంలో నీటిని విడుదల చేయటం నిరంతరం జరుగుతుందన్నారు.గతంలో నీరు విడుదల చేయాలని అనేక పోరాటాలు చేసేవారన్నారు. పోరాటాలు చేస్తేనే గాని నీటిని విడుదల చేసే పరిస్థితి నుండి షెడ్యూల్ ప్రకారం విడుదల చేసే పరిస్థితికి వచ్చామన్నారు. జూన్ 15న డెల్టాకు నీటి విడుదల వల్ల 7 లక్షల 40 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరంది రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. రైతులకు సకాలంలో సాగునీరు అందక కృష్ణ డెల్టా ఎండిపోయే పరిస్థితి గత ప్రభుత్వ కాలంలో ఉండేదన్నారు. తమ ప్రభుత్వం రైతు పక్షపాతి అని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించడంతో పాటు ఎరువులు విత్తనాలు సకాలంలో అందించి పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ, అన్ని రకాలుగా రైతులను ఆదుకుంటున్నామన్నారు. గత ప్రభుత్వ కాలంలో ధాన్యం సేకరణ అస్తవ్యస్తంగా ఉండి సకాలంలో రైతులకు డబ్బులు అందక మిల్లర్ల దోపిడీకి రైతులు గురయ్యే పరిస్థితి ఉండేది అన్నారు. పక్కా ప్రణాళికతో బాధ్యతాయుతంగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ ధాన్యం సేకరణ జరిపి సకాలంలో రైతు ఖాతాలకు జమ చేస్తూ ఆదుకుంటున్నామన్నారు. భవిష్యత్తులోనూ షెడ్యూల్ ప్రకారం నీటిని విడుదల చేసి కృష్ణా డెల్టా రైతులకు అండగా ఉంటామని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు అన్నారు. ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఖరీఫ్, రబీ పంటలకు సకాలంలో సాగునీరు అందించక అనేక ఇబ్బందులకు గురి చేసిందన్నారు. ఈనెల 10వ తేదీనే నీటిని విడుదల చేయాలని నీటిపారుదల సలహా మండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్నప్పటికీ పంట సాగుకు రైతులు సిద్ధంగా లేకపోవడంతో నేడు విడుదల చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం కాలువలలో గుర్రపు డెక్క, తూటుకాడ తొలగించకపోవడం వల్ల గండ్లు పడి బుడమేరుకు వరద వచ్చిందన్నారు. రైతులకు సకాలంలో నీరందించి వారి సంక్షేమానికి చేస్తున్నామని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు అన్నారు. అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ కృష్ణా డెల్టాలో చివరి నియోజకవర్గం అవనిగడ్డ అని, కొద్దిపాటి వర్షానికే పంటలు ముంపుకు గురయ్యే పరిస్థితి గత ప్రభుత్వంలో ఉండేదన్నారు. పోరాటం చేస్తే తప్ప నీరు విడుదల సాధ్యపడేది కాదని, ఆ పరిస్థితి నుండి ముందుగానే ఖరీఫ్ పంటకు సాగునీరు అందించే పరిస్థితికి వచ్చామన్నారు. గత ప్రభుత్వ ఐదు సంవత్సరాల కాలంలో జల వనరుల శాఖకు నిధులను విడుదల చేయక కాలువలలో తూటు కాడ, గుర్రపు డెక్కతో నిండి కొద్దిపాటి వర్షానికి పంట పొలాలు మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయేవారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ కాలంలో కాలువలకు మరమ్మతులు చేపట్టి రైతులకు సకాలంలో సాగునీరు అందించిన ఘనత తమదే అని శాసనసభ్యులు అన్నారు. కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ కృష్ణా తూర్పు డెల్టాకు సాగునీరు అందించడంతో రైతులు సకాలంలో పంటలను వేసి తుఫానుల నుండి రక్షణ పొందాలని జిల్లా కలెక్టర్ అన్నారు.కార్యక్రమంలో సాగు నీటి వినియోగ దారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, కృష్ణా తూర్పు డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వర రావు, వైస్ చైర్మన్ వల్లూరి పల్లి గణేశ్, జలవనరుల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ కె.నరసింహ మూర్తి, చీఫ్ ఇంజనీర్ బి.రాంబాబు, సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆర్. మోహనరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌లు రావెళ్ళ రవికిరణ్, బి. ఆంజనేయ ప్రసాద్ పాల్గొన్నారు.





# యోగాంధ్ర నిర్వహణ చరిత్రలో నిలిచిపోవాలి

**విశాఖపట్టణంలో ఈ నెల 21వ తేదీ ప్రధాని పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన మాజీ మంత్రి పత్తిపాటి**

విశాఖపట్టణం): దేశం గర్వించేలా, రాష్ట్ర ప్రతిష్ఠ ఇనుమడించేలా చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్‌ల పేరు ప్రఖ్యాతులు ఇనుమడింపచేసేలా ఈ నెల 21న సాగరతీరాన జరిగే యోగాంధ్ర కార్యక్రమం చరిత్రలో నిలిచిపోవాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పిలుపునిచ్చారు. యోగాంధ్ర నిర్వహణ విజయవంతంపై ఆదివారం ఆయన విశాఖపట్నంలోని గురజాడ కళాపరిషత్, స్థానిక వీ.ఆర్.డీ.ఎం.ఏ కార్యాలయంలో కూటమిపార్టీల శ్రేణులు, డ్వాక్రా, మెప్మా సంఘాల మహిళలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. యోగాంధ్ర బహిరంగ సభా నిర్వహణలో భాగంగా విశాఖపట్నం నార్త్ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ గా ప్రభుత్వం తనకు అప్పగించిన బాధ్యతల నిర్వహణకు ప్రతి ఒక్కరి సహకారం కావాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి కోరారు.

**సూపర్-6 అమలుతో జగన్ అడ్రస్ గల్లంతే**

తల్లికి వందనం అమలుతో చంద్రబాబు చరిత్ర సృష్టించారని, సూపర్ -6 అమలైతే జగన్ అడ్రస్సే గల్లంతవుతుందని, ప్రభుత్వ పథకాల ఫలాలు అందాక ప్రజలు వైసీపీని పూర్తిగా మర్చిపోతారని ఈ సందర్భంగా ప్రత్తిపాటి పేర్కొన్నారు. కూటమిప్రభుత్వ ఏడాది పాలన ప్రజలకు ఎంతో మేలుచేసిందని, చంద్రబాబు.. పవన్ కల్యాణ్ నాయకత్వం రాష్ట్రానికి ఎలా దోహదపడుతుందో ప్రజలు ఆలోచించాలని ప్రత్తిపాటి సూచించారు. విద్యాశాఖ మంత్రిగా లోకేశ్ ప్రతి తల్లి కళ్లల్లో ఆనందం నింపాడని, ప్రతి విద్యార్థి జీవితం నిలబెట్టాడని ప్రత్తిపాటి తెలిపారు. మోదీ భారతీయ యోగాను ప్రపంచానికి పరిచయం చేసి, దేశఖ్యాతిని పెంచారని, యోగా ప్రయోజనాలు, ఫలితాల గురించి అందరూ అవగాహన పెంచుకోవాలని ప్రత్తిపాటి సూచించారు.

**చంద్రబాబు సమర్థతపై మోదీకి నమ్మకం...**

తనకు అప్పగించిన పని, బాధ్యతల్ని చంద్రబాబు సమర్థవంతంగా నిర్వహిస్తాడనే నమ్మకం ప్రధాని మోదీకి ఉందన్న ప్రత్తిపాటి. ఆ నమ్మకంతోనే అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వహణ భాధ్యతల్ని మన నాయకుడికి అప్పగించారన్నారు. కేంద్రంలో చంద్రబాబు, లోకేశ్ ప్రతిష్ఠ పెరిగితే, అది రాష్ట్రప్రగతికి ఎంతగానో ఉపకరిస్తుందనే విషయాన్ని అందరూ గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు. యోగాను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకోవాలని, నిత్యయోగాతో అనారోగ్యం దరిచేరదని, ఆసుపత్రులు..మందులతో పని ఉండదని ప్రత్తిపాటి చెప్పారు. విశాఖలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం చరిత్రలో నిలిచిపోయేలా విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందన్నారు. యోగా అభ్యాసం అనేది చంద్రబాబుకోసమో.. పవన్ కల్యాణ్ కోసమో అని కాకుండా మన ఆరోగ్యం కోసమనే అవగాహన ప్రతిఒక్కరిలో ఉండాలని ప్రత్తిపాటి తెలియచేశారు. సాగర తీరాన సముద్రానికి పోటీకీ మరో జనసముద్రం ప్రధానికి కనిపించాలని, ఏపీ ప్రభుత్వం నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమం గిన్నిస్ రికార్డుతో పాటు, మరెన్నో ప్రతిష్ఠాత్మక పురస్కారాలు సాధిస్తుందని ప్రత్తిపాటి ఆశాభావం వ్యక్తంచేశారు. సమీక్ష సమావేశంలో బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, వీ.ఆర్.డీ.ఎం.ఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు, కార్పొరేటర్లు, మెప్మా,డ్వాక్రా సంఘాల ప్రతినిధులు, పాల్గొన్నారు.



# మీరు అసెంబ్లీకి పోయేది లేదు... సమస్యలపై మాట్లాడేది లేదు!

**కనీసం చౌకబారు విమర్శలైనా కట్టిపెట్టండి, నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి**
**ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షికి రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ళ బొజ్జమ్మ హితవు**

ఆలూరు, (చైతన్యరథం): చౌకబారు విమర్శలు మాని నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షికి రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ళ బొజ్జమ్మ హితవు పలికారు. శనివారం పత్రిక సమావేశంలో సర్పంచులకు నిధులు రాలేదు జీతాలు ఇవ్వలేదని మాట్లాడడాన్ని అమె తిప్పికొట్టారు. ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలు మీ ప్రభుత్వంలో సర్పంచుల నిధులు దారి మళ్ళించారని గుర్తు చేసుకోవాలన్నారు. గ్రామాలలో వీధిలైట్లు, మురికి కాలువలు క్లీన్ చేయడానికి, కాలిపోయిన మోటార్లు కట్టించడానికి సర్పంచులు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి సర్పంచులకు కేంద్రం ఇచ్చిన నిధులు ఏ ప్రభుత్వము దారి మళ్ళించలేదన్నారు. నిధులను దారి మళ్లించింది మీ జగన్ రెడ్డి ప్రభుత్వమేనని అలాంటి పార్టీకి చెందిన మీరా మాకు నీతులు చెప్పేది, మేము ఎలక్షన్ల ప్రచారంలో పిల్లలు ఎంతమంది బడికి వెళుతున్నారో అంతమందికి తల్లికి వందనం ఇస్తామని చెప్పాము ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం నిధులు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు 12వ తేదీన నిధులు విడుదల చేశారన్నారు. అలాగే దీపావళి కానుకగా 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చామన్నారు.



ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు జీర్ణించుకోలేక మా ప్రభుత్వం పై విమర్శలు చేయడం సరికాదన్నారు. గతంలో మీరు చిప్పగిరి జడ్పీటీసీగా ఉన్న మీరు ఎంతవరకు ఆ మండలాన్ని అభివృద్ధి చేశారో ఒక్కసారి చూసుకోండి అని సూచించారు. మిమ్మల్ని ఆలూరు నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేగా ఎన్నుకుంటే మీరు అసెంబ్లీకి పోయి నియోజకవర్గ సమస్యలు మాట్లాడమంటే అసెంబ్లీకి వెళ్లకుండా ఆలూరులో ప్రెస్ మీట్ పెట్టడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. దమ్ముంటే అసెంబ్లీలో ఆలూరు సమస్యల గురించి మాట్లాడండి, అక్కడ మా నాయకుడు చంద్రబాబు నాయుడు సమాధానం చెప్తారన్నారు. గ్రామపంచాయతీ నిధులు దోచుకోవడం దాచుకోవడం మీ ప్రభుత్వానికి ఉన్న అలవాటు దాని గురించి మీరు మాట్లాడుతారు, అయ్యా ఎమ్మెల్యే గారూ ప్రభుత్వం నుండి జీతభత్యాలు తీసుకొని అసెంబ్లీ సమావేశాలకు వెళ్లక పోవడం ఈ ఆలూరు నియోజకవర్గ ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం కాదా అని ఎద్దేవా చేశారు. మీరు చేసే విమర్శలు ప్రజలు గమనిస్తున్నారన్నారు. అసెంబ్లీకి మీ నాయకుడు మీరు వెళ్లరు... ప్రజల సమస్యలపై మాట్లాడరు... మా ప్రభుత్వం15వ ఆర్థిక సంఘం నిధులు మీ ప్రభుత్వం లాగా దోచుకోదు సర్పంచులకు వాళ్ల అధికారాలకు నిధులకు మా ప్రభుత్వం ఎప్పటికీ ఆటంకం కలిగించదన్నారు. ఈ రోజు అభివృద్ధి ఒకవైపు సంక్షేమం ఒకవైపు చేస్తుంటే ఓర్వలేక ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదన్నారు. పతి గ్రామంలో సీసీ రోడ్లు, పోలవరం ప్రాజెక్టు పనులు పరుగులు పెట్టించడం, రాజధాని ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం, రాష్ట్రానికి పారిశ్రామికవేత్తల ద్వారా పరిశ్రమలు నెలకొల్పి దాదాపు 9 లక్షల కోట్ల రూపాయలు నిధులు రాబట్టడం ద్వారా నిరుద్యోగులైన యువతకు 5 లక్షల మందికి ఉపాధి కల్పించవచ్చు, మీ ప్రభుత్వం చేయలేని అభివృద్ధి, మా ప్రభుత్వం చేస్తూ ఉంటే నీవు మీ నాయకులు ఓర్వలేక చౌకబారు విమర్శలు చేయడం మంచి పద్ధతి కాదు ఈ పద్ధతి మార్చుకోకపోతే మీకు ప్రజలు మరొకసారి ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెబుతారని హెచ్చరించారు.




ఎంపీ సానా కార్యాలయంలో

# ఘనంగా యోగా దినోత్సవం

కాకినాడ, (చైతన్యరథం): పదకొండవ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగాంధ్ర (యోగా మాసోత్సవాలు) కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఆదేశానుసారం కాకినాడలోని సానా సతీష్ బాబు కార్యాలయంలో 250 మందితో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగా గురువులు ఆయుష్ హాస్పిటల్ డాక్టర్ సయ్యద్, జేఎన్టీయూ యోగా అసిస్టెంట్ ప్రొఫెసర్ సుధ, యోగా చారి చిట్టూరి చిట్టి బాబు, యోగా గురు వీర బాబు, డీఎస్ఏ కోచ్ రాజు, మాజీ డిప్యూటీ మేయర్ అరిగెల శ్రీనివాస రావు, సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మెన్ తలాటం హరీష్, సీనియర్ నాయకుడు నూలుకుర్తి వెంకటేశ్వర్లు, ఆనంద్ న్యూటన్, ఆఫీస్ ఇంచార్జ్ మేకా లక్ష్మణ్ మూర్తి, పీఏ గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లికి వందనం.. విద్యార్థులకు ఆనందం

- సమాజాన్ని మార్చే శక్తివంతమైన ఆయుధం విద్య ఒక్కటే
- ఉన్నత విద్యకు విద్యార్థులను దూరం చేసిన తుగ్లక్ పాలన
- మీడియా సమావేశంలో మంత్రి సుభాష్

రామచంద్రపురం, (చైతన్యరథం): ఎన్నికల హామీల్లో భాగంగా కూటమి ప్రభుత్వం అమలు చేసిన తల్లికి వందనం పథకంతో తల్లుల మోముల్లో ఆనందం వెల్లివిరిసి కూటమి సర్కార్‌కు అమ్మలంతా వందనం చేస్తున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆదివారం రామచంద్రపురంలోని బలుసు కళ్యాణ మండపంలో ఆయన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం పాఠశాలలు పునః ప్రారంభం నుంచే తల్లికి వందనం పథకం సకాలంలో అందజేసి విద్యార్థుల చదువులకు ఉపయోగ పడిందనిఅన్నారు. గత వైసిపి పాలనలో సకాలంలో ఇవ్వక విద్యార్థులు అవస్థలు పడే వారన్నారు. చదువును మించిన ఆయుధం లేదని ఆ చదువుతో ప్రపంచాన్ని మార్చొచ్చు అన్నారు. మంచి చదువుతోనే ఉన్నత భవిష్యత్తు అనే నినాదంతో కూటమి ప్రభుత్వం కార్యాచరణతో ముందుకు వెళుతుందన్నారు. విద్య సమాజాన్ని మార్చే శక్తివంతమైన ఆయుధం అని, పిల్లలకు నాణ్యమైన విద్య అందకుండా గత తుగ్లక్ ప్రభుత్వం దూరం చేసిందని మండిపడ్డారు. రాష్ట్రంలో 67.27 లక్షల మంది



పిల్లలకు అమ్మ ఒడి ఇచ్చామని, గత ప్రభుత్వం కేవలం 42 లక్షల మందికి మాత్రమే ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం తల్లులు లేని వారికి తండ్రి లేక సంరక్షకుని ఖాతల్లో జమ చేసామని వెల్లడించారు. పాఠశాలలు పున : ప్రారంభం రోజునే సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు ఇచ్చామన్నారు. పుస్తకాలు, యూనిఫామ్, స్కూల్ బ్యాగ్, బూట్లు, రెండు జతల సాక్షులు సకాలంలో అందించామన్నారు. అలాగే రాష్ట్రంలోని 9,600 ఆదర్శ ప్రాథమిక పాఠశాలల్లో తరగతికో టీచర్ ను నియమించి విద్యను మరింత చేరువ చేశామన్నారు. సంపద కంటే చదువు గొప్పదిని, సంపదను మనం కాపాడుకోవాలి, కానీ చదువు మనల్ని అన్నివేళలా కాపాడుతుందని ఈ సందర్భంగా వ్యాఖ్యరించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకానికి, హాస్టళ్లకు సన్న బియ్యం ఇప్పటికే సరఫరా చేసామన్నారు.గత ప్రభుత్వం నాడు -నేడు పేరుతో నిధులు కాజేశారని, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు ఎగ్గొట్టి మా ప్రభుత్వం పై భారం మోపారన్నారు. కూటమి ప్రభుత్వం పాలన ఆర్థిక విధ్వంసం నుంచి వికాసం వైపు తీసుకొచ్చి పాలనను గాడిలో పెట్టామన్నారు. రాష్ట్ర అభివృద్ధ, పెట్టుబడులపై దృష్టి సారించి ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామని తెలిపారు. మహిళలను అన్ని రంగాల్లో బలోపేతం చేసేందుకు సమాన అవకాశాలు, హక్కులు కల్పిస్తున్నామన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ కూడా అమలు చేస్తున్నామని మంత్రి సుభాష్ పేర్కొన్నారు.



# పథకాలతో పరోక్ష ఉపాధి

### మండలి మాజీ చైర్మన్ షరీఫ్‌ను కలిసిన టైలర్లు

నరసాపురం, (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఎఫైర్స్ అడ్వైజర్ ఎండీ షరీఫ్‌ను పశ్చిమగోదావరి జిల్లా, నరసాపురం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజును కలిసిన నరసాపురం పట్టణ టైలర్ సంఘ సభ్యులు, ప్రభుత్వ బడిలో చదివే విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ క్లాత్ ఇవ్వడం పట్ల ఉపాధి కలిగింద ఆనందం వ్యక్తం చేశారు. ఈ విధానం తమకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

### నరసాపురంలో ఎమ్మెల్యే నాయకర్‌తో భేటీ

నరసాపురం, (చైతన్యరథం): (పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్‌నరసాపురం పట్టణ ట్రైలర్ సంఘం ప్రతినిథులు కలిసి ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థుని విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ క్లాత్ ఇవ్వటం ద్వారా తమకు ఉపాధి కలుగుతుందని తెలియజేశారు. కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రభుత్వం రాష్ట్రలో టైలర్స్‌ను వివిధ పథకాల ద్వారా ఆదుకోవాలని శాసనసభ్యులను కోరారు.



# టీడీపీ గ్రామ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం



మండపేట, (చైతన్యరథం): నియోజవర్గం శాసనసభ్యులు జోగేశ్వరరావు ఆదేశం మేరకు జరిగిన ఎన్నికల్లో కపిలేశ్వర మండలం కేదార్లంక టీడీపీ గ్రామ కమిటీకి రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు పార్టీ అధ్యక్షుడుగా సాద రవి భాస్కర్, అబ్జర్వేషన్ కొత్తపేట మండల తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ కరంశెట్టి శ్రీనివాసరావు రంకిరెడ్డి వెంకటేశ్వరరావు వీది ప్రసాద్ అన్యం గోవిందరావు పల్లిభీమరాజు కాశిచిట్టిరాజు. స్కూల్ చైర్మన్ కుడుపూడి శ్రీనివాసరావుకుడిపూడి తాతరావు మంగంనాగర్జను సలాది సురేష్ సురేష్ గంటా మలేశ్వరావు మంగం ప్రసాద్ సాద శ్రీను పాల్గొన్నారు.

# తల్లికి వందనంపై బులుగు విషం

### వైసీపీ ప్రచారంపై నిప్పులు చెరిగిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

కొవ్వూరు, (చైతన్యరథం): ప్రతి తల్లి సంతోషంగా ఉండేలా తల్లికి "వందనం" కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. కొవ్వూరు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో పాల్గొన్న కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికి వందనం కార్యక్రమం కింద రూ.15 వేలు ఇస్తుంటే వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తూ విద్యార్థులకు తీరని ద్రోహం చేస్తున్నారన్నారు. రూ.2 వేలు లోకేష్ జేబుల్లోకి పోయాయంటూ వైసీపీ నేతలు దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారు. దమ్ముంటే రుజువు చేయండి. ఆధారాలు లేని ఆరోపణలు చేయడమే వైసీపీ నేతల పని విమర్శించారు. కనీసం తల్లికి కూడా గౌరవం ఇవ్వలేని జగన్ రెడ్డి నేడు తల్లికి వందనం గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. వైసీపీ పాలనలో రూ.13 వేలు ఇచ్చారు. అంటే రూ.2 వేలు జగన్ జేబుల్లోకి పోయాయా? తాడేపల్లి ప్యాలెస్కు చేరాయా అని నిలదీశారు. జగన్ పాలనలో 42 లక్షల మందికి మాత్రమే ఇస్తే కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం ఇస్తుందన్నారు. ఇచ్చిన మాటను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ బాబు నిలబెట్టుకున్నారు. ప్రతి విద్యార్థికి తల్లికి వందనం వర్తింపు అవ్వాలని నారా లోకేష్ కృషి చేస్తుంటే బులుగు ముఠా విష ప్రచారం చేస్తుంది. నేడు



విద్యార్థుల తల్లుల ముఖాలు చిరునవ్వుతో వెలుగుతుందంటే కారణం నారా లోకేష్ వల్లేనన్నారు. వారి ముఖాలు ఆనందంతో వెలిగిపోవడం చూసి ఓర్వలేకే ఈ తప్పుడు రాతలు, తప్పుడు వార్తలు ప్రచారం చేస్తుంది ఈ ముఠా, పిల్లల స్కూలు ఫీజు కోసం అప్పులు చేయాల్సిన అవసరం లేకుండా నారా లోకేష్ గారు తల్లికి వందనం కార్యక్రమాన్ని తల్లులకు అందిస్తున్నారు.

కుటుంబంలో ఒక్కరికే అనే షరతు పెట్టి పేద, మధ్య తరగతి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను జగన్ మోహన్ రెడ్డి మానసికంగా వేధింపులకు గురి చేసిన విషయం వాస్తవం కాదా? పారదర్శకంగా అమలు 67 లక్షల మంది విద్యార్థుల తల్లులకు ఖాతాల్లో నగదు జమ చేస్తున్నాం. ఇందుకోసం రూ.8,700 కోట్లు విడుదల చేశాం.పాఠశాలలు తెరిచేలోగా పథకం అమలు చేస్తామని మాట ఇచ్చాం... దానిని నిలబెట్టుకున్నాం.1వ తరగతిలోనూ, ఇంటర్ ఫస్ట్ ఇయర్ లోనూ చేరే విద్యార్థులకు కూడా ఈ పథకం అమలు చేస్తాం. వీరు సుమారు 11 లక్షల మంది వరకు ఉన్నారు. వీరి డేటా అప్లోడ్ కాగానే డబ్బులు వేస్తామన్నారు. తల్లి లేని పిల్లలకు... వారి తండ్రికి కానీ, లేదంటే సంరక్షుల ఖాతాలో కానీ డబ్బులు జమ చేస్తాం.అలాగే అనాథలైన పిల్లలకు కలెక్టర్ నిర్ధారించిన తర్వాత పథకం వర్తింప చేస్తాంమన్నారు. పారదర్శకతకు పెద్దపీట వేస్తూ అర్హత ఉన్న ప్రతి విద్యార్థికీ లబ్ది చేకూరుస్తుంటే బెంగళూరులో కూర్చొని జగన్ రెడ్డి విష ప్రచారం చేస్తున్నాడన్నారు.

# పల్నాడులో కదంతొక్కిన తెలుగు మహిళలు

## సాక్షి చానల్‌ను మూసేయాలని డిమాండ్



నరసరావుపేట, (చైతన్యరథం): సాక్షి పత్రిక బ్యాన్ చేయాలంటూ నరసరావుపేట పట్టణంలో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన జరిగింది. జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ సూచనల మేరకు రోడ్డెక్కిన మహిళలు కదంతొక్కారు. పెద్ద ఎత్తున పాల్గొన్న తెలుగు మహిళలు అనుబంధ సంఘాలు, మహిళలు జిల్లా పార్టీ కార్యాలయం నుంచి మల్లమ్మ సెంటర్ వరకు ప్లకార్డ్స్ పట్టుకొని నిరసన ర్యాలీ నిర్వహించారు. సాక్షి ప్రతులను, ప్లకార్డ్ లను దగ్ధం చేశారు. జగన్మోహన్ రెడ్డికి మహిళలంటే కనీస గౌరవం లేదన్నారు. రాష్ట్రంలో మహిళలను వేశ్యలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దీనికి జగన్ రెడ్డి, భారతి రెడ్డిలు నైతిక బాధ్యత వహించాలన్నారు. వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సాక్షి ఛానల్ అడ్డం పెట్టుకొని రాష్ట్రం, అమరావతి మహిళలపై విషం చిమ్ముతున్నారని ధ్వజమెత్తారు. అమరావతి మహిళలని వేశ్యలుగా సాక్షి మీడియా డిబేట్లో కృష్ణంరాజు మాట్లాడటం, దానికి కొమ్మినేని శ్రీనివాసరావు వంత పలకడం అత్యంత సిగ్గుచేటన్నారు. సాక్షి పత్రిక, ఛానల్ బ్యాన్ చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శిల్పారామం చైర్మన్ మంజుల రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి భీమినేని వందనాదేవి, రాష్ట్ర మహిళ నేతలు నూర్జహాన్ బేగం, కనుమూరి లక్ష్మీ, గంగినేని లీలావతి, జరీనా బేగం, వేగుంట రాణి, మిరియాల రత్నకుమారి, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయ శ్రీ, జిల్లా అంగన్వాడీ అధ్యక్షురాలు కోసూరి రాధిక, విజయలక్ష్మి, రాజేశ్వరి, కొబ్బరి లక్ష్మీ మల్లేశ్వరి, సీతామహాలక్ష్మి తదితర మహిళలు పాల్గొన్నారు.

# బందరులో భారీ నిరసన, మానవహారం

## సాక్షి చానల్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన తెలుగు మహిళలు మూసేయాలని డిమాండ్

మచిలీపట్నం, (చైతన్యరథం): సాక్షి పత్రిక ఛానల్‌ను బ్యాన్ చేయాల్సిందేనని కృష్ణాజిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత డిమాండ్ చేశారు. బస్ స్టాండ్ ఎన్టీఆర్ విగ్రహం నుంచి లక్ష్మి టాకీస్ సెంటర్ వరకు ప్లకార్డ్స్ పట్టుకొని నిరసన ర్యాలీ అనంతరం మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహిళా నేతలు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డికి మహిళలంటే కనీస గౌరవం లేదన్నారు. రాష్ట్రంలో మహిళలను వేశ్యలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దీనికి జగన్ రెడ్డి, భారతి రెడ్డిలు నైతిక బాధ్యత వహించాలన్నారు. వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సాక్షి పత్రిక, ఛానల్ బ్యాన్ చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని తెలుగు మహిళలు స్పష్టం చేశారు. సాక్షి ఛానల్ అడ్డం పెట్టుకొని రాష్ట్రం, అమరావతి మహిళలపై విషం చిమ్ముతున్నారని అన్నారు. అమరావతి మహిళలని వేశ్యలుగా సాక్షి మీడియా డిబేట్లో కృష్ణంరాజు మాట్లాడటం, దానికి కొమ్మినేని శ్రీనివాసరావు వంత పలకడం అత్యంత సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమం లో మైనేని ఇందిరా,లంకిశెట్టి నీరజ,పాలపర్తి పద్మజ మేడేపల్లి రమాదేవి, కొల్లి రమ్య, లాజరస్, పున్నమ్మ, యార్లగడ్డ సుధారాణి, లతీఫ్ ఉన్నిస, సుంకర లక్ష్మి, వాలిశెట్టి హైమావతి,దండమూడి సాయిసుధ,సునీత,ముల్పూరి కళ్యాణి, పాలపర్తి పద్మజ, దివ్య, అనిత,యాసం లంకమ్మ,భోగాది రాజ్యలక్ష్మి, కడవకొల్లు కుమారి, మునిపల్లి శ్రీలక్ష్మి, వాణి, శ్రీదేవి,లాజరస్, గుత్తికొండ పద్మావతి, చలసాని దివ్య, ఆరుమళ్ళ అనిత, చాట్ల పున్నమ్మ , సుధారాణి నేతాజీ , లక్ష్మి శ్రీ , సరోజినీ, విజయలక్ష్మి, వసంత కుమారి, త్రిపుర, హేమావతి, వాణి, శ్రీదేవి, లక్ష్మి నరసమ్మ, యార్లగడ్డ శుభలక్ష్మి పాల్గొన్నారు.



# తల్లికి వందనంపై మహదానందం

*- ఎమ్మెల్యే కందుల సతీమణితో పంచుకున్న లబ్ధిదారులు*




మార్కాపురం, (చైతన్యరథం): ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంత లక్ష్మి మార్కాపురం పట్టణంలోని 3వ వార్డులో తల్లికి వందనం లబ్ధిదారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో కుటుంబంలో ఒక్కరికి మాత్రమే అమ్మఒడి వచ్చేదని ఇప్పుడు తల్లికి వందనం పథకంలో కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్న అందరికీ తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థుల తల్లుల అకౌంట్లో డబ్బు జమ చేయడం జరిగిందని ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు కి, విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వార్డులో మహిళలు కేకును కట్ చేసి తమ ఆనందం వ్యక్తం చేశారు. వార్డులో మహిళలు కొంత నీటి సమస్య ఉన్నదని చెప్పడంతో అప్పటికప్పుడే మార్కాపురం మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి సమస్యను పరిష్కరించారు.

# వీఆర్ హైస్కూల్లో అడ్మిషన్లు ప్రారంభం

## ప్రక్రియలో పాల్గొన్న మంత్రి నారాయణ


నెల్లూరు, (చైతన్యరథం): వీఆర్ హైస్కూల్లో మంత్రి నారాయణ అడ్మిషన్ల ప్రక్రియను లాంఛనంగా ప్రారంభించారు. దీంతో అడ్మిషన్లు పొందిన... అడ్మిషన్ల కోసం వచ్చిన తల్లిదండ్రులు, విద్యార్థులతో వీఆర్ హైస్కూల్ కిటకిట లాడింది. తమ బిడ్డల కోసం అత్యాధునిక సౌకర్యాలతో మంత్రి నారాయణ అద్భుతంగా నిర్మించిన వి ఆర్ పాఠశాలను చూసి ఇది కలా... నిజమా అని తల్లిదండ్రులు అవాక్కయ్యారు. ఈ క్రమంలో మంత్రి నారాయణ, ఆయన సతీమణి రమాదేవి వి ఆర్ పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి మాట్లాడారు. మంత్రి నారాయణ గారికి జీవితాంతం రుణపడి ఉంటామని... తమ బిడ్డల భవిష్యత్తు గురించి ఆలోచన చేస్తున్న నారాయణ గారు పది కాలాల పాటు చల్లగా ఉండాలని భావోద్వేగంతో మంత్రి నారాయణ దంపతులకు వారు దీవెనలు అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ ..గొప్ప చరిత్ర ఉన్న స్కూల్ ని వైఎస్సార్సీపీ హయాంలో మూత పడేసిందని.. మా ప్రభుత్వంలో వీఆర్ హైస్కూల్లో నర్సరీ నుంచి 9వ తరగతి వరకు ఉంటుందని..వచ్చే సంవత్సరం ఇంటర్మీడియట్ వరకు నిరుపేద బిడ్డలకు కార్పొరేట్ స్థాయి విద్య అందించబోతున్నట్లు తెలిపారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్... రవాణా సౌకర్యాలతో పూర్తి ఉచితంగా విద్యార్థులకు డిజిటల్ విద్యాబోధన అందుతుందన్నారు. అన్ని రకాల క్రీడా పరికరాలతో క్రీడా మైదానం ఏర్పాటు చేసామని తెలిపారు. ఏదేమైనా మంత్రి నారాయణ గొప్ప మనసు.. పేదల పట్ల అపారమైన ప్రేమకు నెల్లూరు నగర ప్రజలు ఫిదా అవుతున్నారు. పేదల ఆనందం... చిన్నారుల కేరింతలతో వి ఆర్ పాఠశాల మళ్లీ కళకళలాడడం చాలా సంతృప్తిగా ఉందని, ఇది మర్చిపోలేని రోజులని ఇటు మంత్రి నారాయణ, అటు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. వి ఆర్ పాఠశాలను తిరిగి ప్రారంభించి ఎన్నికల సమయంలో నెల్లూరు ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నానని మంత్రి తెలిపారు. వెయ్యి మందికి పైగా విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం నుంచి అడ్మిషన్లు కల్పిస్తున్నామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఈనెల 23న లాంఛనంగా వి ఆర్ పాఠశాల ప్రారంభోత్సవం జరుగుతుందని వెల్లడించారు. అదేవిధంగా నెల్లూరు నగరంలోని 54 మున్సిపల్ పాఠశాలలను దాతల సహకారంతో ఇదే తరహాగా తీర్చిదిద్దుతామని మంత్రి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, పాటు కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ కుమార్ యాదవ్.. టిడిపి సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్ తాళ్ళపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు,44 డివిజన్ అధ్యక్షుడు ఏడుకొండలు,క్లస్టర్ ఇంచార్జి పుట్ట అజయ్,45 డివిజన్ అధ్యక్షుడు సుజన్.. టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రెండేళ్లలో రాజధానిని పూర్తి చేస్తాం

## నెల్లూరులో మంత్రి నారాయణ వెల్లడి

మరో రెండేళ్లలో అమరావతి రాజధాని నిర్మాణాన్ని పూర్తి చేస్తామని మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. అమరావతికి 30 వేల ఎకరాలు కావాలని అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు చెప్పిన జగన్.. అధికారంలోకి రాగానే మూడు రాజధానులు అంటూ కొత్త డ్రామాకు తెరలైపోయారని మండిపడ్డారు. అమరావతి నిర్మాణం వేగంగా జరుగుతూ ఉండడాన్ని జీర్ణించుకోలేకపోయిన వైసిపి.. దానిపై దుష్ప్రచారానికి దిగుతుందన్నారు. అల్లిపురం డంపింగ్ యార్డ్ లో లెగిసి వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ వద్ద పనులను పరిశీలించిన నారాయణ అధికారులకు పలు సూచనలు చేశారు. రీసైక్లింగ్ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. గత వైసిపి ప్రభుత్వం 85 లక్షల టన్నుల చెత్తను వదిలేసి వెళ్లిపోయిందని.. 50% చెత్తను రీసైక్లింగ్ చేశామని మంత్రి వెల్లడించారు. అక్టోబర్ రెండు నాటికి ఏపీని చెత్త రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని వివరించారు. మహిళలంటే వైసీపీకి గౌరవం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి మహిళను వేశలంటూ కించపరిచారని మండిపడ్డారు. అమరావతి నిర్మాణం వేగంగా జరుగుతోందని 50 వేల కోట్ల పనులకు టెండర్లు పిలిచామని వివరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్‌తో పాటు.. నగర అధ్యక్షుడు మామిడాల మధు..జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజీ,పాకాల పెంచలయ్య, బాబురావు, నాగేశ్వరరావు, సురేష్, సుబ్బలక్ష్మి, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



# పుట్టినరోజైనా.. పండుగరోజైనా జనంతోనే జమానా

## నెల్లూరులో మంత్రి నారాయణకు ఇంటింటా జేజేలు

నెల్లూరు, (చైతన్యరథం): అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సాగుతూ, కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. ఆదివారం నగరంలోని నవాబ్ పేట, వెంకటేశ్వరపురంలలోని పునరుద్ధరించిన ఎఫ్ సి ఐ, అబ్దుల్ కలాం పార్కులను పునః ప్రారంభించారు. ఆదివారం మంత్రి నారాయణ పుట్టినరోజు కావడంతో వెల్లిన ప్రతిచోట "హ్యాపీ బర్త్ డే నారాయణ సార్" అంటూ చిన్నారులు ప్లే కార్డులు ప్రదర్శించారు. భారీ కేకులు కట్ చేయించి అందరికీ పంచి పెట్టారు. పుట్టినరోజైనా, పండుగరోజైనా మంత్రి నారాయణ ప్రజలతోనే మమేకమవుతూ వారి అభివృద్ధికి నిరంతరం పాటుపడుతూ వారి మధ్యలోనే ఉదయం నుండి సాయంత్రం వరకు గడపడంతో.. అభివృద్ధికి మారుపేరు నారాయణ అంటూ ప్రజలు జేజేలు పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ



1400 కుటుంబాలకు త్వరలోనే సీఎం చేతుల మీదుగా పట్టాలను పంపిణీ చేస్తానని ఆయన అన్నారు. నిరుపేదలను నివసించే ప్రాంతాలలో అన్ని హంగులతో పార్కులను ఏర్పాటు చేస్తున్నామని.. పిల్లలు పార్కుల్లో ఆడుకుంటూ సంతోషంగా ఉండడం చూస్తుంటే సంతృప్తిగా ఉందన్నారు. ఐదు ఎకరాలలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను సైతం త్వరలోనే ఏర్పాటు చేస్తాము.. నెల్లూరు సిటీ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని మంత్రి నారాయణ అన్నారు. రాష్ట్రంలోని యువత భవిష్యత్తుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని వివరించారు. పాలిటెక్నిక్ కాలేజీ గ్రౌండ్ ని కూడా స్పోర్ట్స్ కి అనుగుణంగా తీర్చిదిద్దుతామని మంత్రి హామీ ఇచ్చారు. ఆర్థిక వ్యవస్థను నడపడం చేతకాని గత ప్రభుత్వం రాష్ట్రంలోని వ్యవస్థలన్నిటినీ భ్రష్టు పట్టించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్లపాటు ప్రజల్ని మోసం చేస్తూ.. ఇచ్చిన హామీలను సైతం అమలు చేయని వైసీపీ నేతలకు తమపై విమర్శించే నైతిక అర్హత లేదన్నారు. అరాచకాలు అక్రమ అరెస్టు ఎవరు చేశారు ప్రజలకు తెలుసని.. తప్పు చేసిన వారికి శిక్ష అనుభవించక తప్పదని హెచ్చరించారు. వాళ్లది రాక్షస పాలనైతే తమది ప్రజా రంజికపాలనంటూ మంత్రి నారాయణ వెల్లడించారు .ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కో ఆప్షన్ నెంబర్ జమీర్, క్లస్టర్ ఇంచార్జ్ జహీర్, 54 డివిజన్ కార్పొరేటర్ షఫియా భేగం ,53 డివిజన్ కార్పొరేటర్ సుజాత, ముజీం, జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజి, పాకాల పెంచలయ్య, బాబురావు, నాగేశ్వరరావు, సురేష్, సుబ్బలక్ష్మి, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



# పేదల ఆరోగ్య సంరక్షణే ధ్యేయం

## - 39 మందికి సీఎంఆర్ఎఫ్ సాయం
## - చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

కోవూరు, (చైతన్యరథం): పేద ప్రజల ఆరోగ్య సంరక్షణే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. ఆదివారం నెల్లూరు నగరంలోని వీపీఆర్ నివాసంలో 39 మందికి 34 లక్షల విలువచేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఇందులో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పరిధిలో 7 చెక్కుల ద్వారా రూ. 12 లక్షల 8 వేలు, అలాగే కోవూరు నియోజకవర్గ పరిధిలో 32 మందికి రూ. 21 లక్షల 81 వేలు అందజేశారు. ఇప్పటివరకు ఎంపీ, ఎమ్మెల్యే పరిధిలో 230 మందికి 3 కోట్ల 24 లక్షల రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. పెద్దమొత్తంలో పేద ప్రజల వైద్యం కోసం నిధులు అందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సదుపాయాలు కల్పిస్తూ.. వారికి అండగా నిలుస్తోందన్నారు. సీఎంఆర్ఎఫ్ కు నమోదు చేసుకున్న వెంటనే నిధులు అందజేస్తుందని చెప్పారు. వరకు 12 విడతల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశామన్నారు. ఈ నిధుల వల్ల వేలాది మంది ప్రాణాలు కాపాడగలుగుతున్నామని వివరించారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమాన్ని సమపాళ్లలో అమలు చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బెజవాడ వంశీ రెడ్డి, ఇందుకూరుపేట మండల పార్టీ మాజీ అధ్యక్షులు వీరేంద్రనాయుడు, కొడవలూరు మండల పార్టీ అధ్యక్షులు నాప వెంకటేశ్వర్లు నాయుడు, విడవలూరు మండల పార్టీ అధ్యక్షులు ఏటూరి శ్రీహరి రెడ్డి, కోవూరు మండల పార్టీ అధ్యక్షులు కొల్లా సుధాకర్ రెడ్డి, బుచ్చి పట్టణ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, బుచ్చి రూరల్ మండలాధ్యక్షులు బెజవాడ జగదీష్, బుచ్చి మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, జనసేన నాయకులు గుడి హరి రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు పట్టం కట్టిన తల్లికి వందనం

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

రాయచోటి, (చైతన్యరథం): పేద విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన ఆధారంగా నిలిచిన తల్లికి వందనం పథకం విజయవంతంగా అమలవుతున్న సందర్భంగా రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదివారం లబ్దిదారులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేసి పథకం విజయాన్ని ప్రజలతో కలిసి జరుపుకున్నారు. పథకంతో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు తల్లుల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా నిధులు జమ అవడం విద్యలో వెలుగులు నింపిందని మంత్రి పేర్కొన్నారు. తల్లిని గౌరవించడం అనేది ఒక కుటుంబానికి మాత్రమే కాదు... సమాజానికి పునాది. ఈ భావనతో తల్లికి వందనం పథకాన్ని సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారని," అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులు, తల్లులు, విద్యార్థులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరి ముఖాల్లో ఆనందం వెలుగులు కనిపించాయన్నారు.



# వీఆర్‌హైస్కూల్ ఆధునీకరణపై మంత్రి నారాయణ శ్రద్ధ

## అభినందించిన మాజీమంత్రి సోమిరెడ్డి

నెల్లూరు, (చైతన్యరథం): వీఆర్ హైస్కూల్‌లో మంత్రి నారాయణను సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్ చంద్రమోహన్ రెడ్డి కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంత్రితో కలిసి ఆధునీకరణ పనులు పరిశీలించారు. తరగతి గదుల్లో ఫర్నిచర్, డిజిటల్ ఎక్విప్‌మెంట్, ప్లే గ్రౌండ్ చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. వీఆర్ హై స్కూల్ చూస్తే దిమ్మతిరిగిపోతోందన్నారు. ఇంత అద్భుతంగా స్కూల్ రూపు దిద్దుకొంటుందని కలలో కూడా ఊహించలేదన్నారు. కార్పొరేట్ ని తలదన్నేలా తీర్చిదిద్దారన్నారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు



కల్పించటం ఓ చరిత్ర అన్నారు. వీఆర్ హై స్కూల్ లో చదివి ఎందరో ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. వీఆర్ సీ లా కాలేజ్ ఎన్నికల్లో నిలిచి నేను పొలిటిక్స్ చేశానన్నారు. అటువంటి స్కూల్ మూతపడితే చాలా బాధపడ్డామన్నారు. మూత పడ్డ స్కూల్ ని తెరిపించటం గొప్ప విషయం కాదని, తాను నడిపే స్కూళ్లకు మించి వీఆర్‌ని సిద్ధం చేయటం గొప్పవిషయమని మెచ్చుకున్నారు. 900 మంది అడ్మిషన్స్ ని ఒక్కరోజులో చేయటం అభినందనీయమన్నారు. ప్రజలు మంత్రి నారాయణకు రుణపడి ఉండాలన్నారు. పేద పిల్లల స్కూల్ కోసం పాటుపడ్డ మంత్రి కుమార్తెలకు కూడా ధన్యవాదాలు తెలిపారు.

# తల్లికి వందనం సంబరాలు

## సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం

ఏర్పేడు, (చైతన్యరథం): మండలం బండారుపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం విద్య శాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో తల్లికి వందనం పేరుతో చదువుకునే పిల్లల తల్లుల అకౌంట్లు ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి డబ్బులు జమ చేయడం దానిమీద హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం ఏర్పేడు మండల బండారుపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి గురువారెడ్డి తల్లికి వందనం కింద నిధులు జమయిన తల్లులు ప్రత్యేకంగా వారి చిత్రపటాలకు పెద్ద ఎత్తున మహిళలు పాలాభిషేకం నిర్వహించారు. తమ కుటుంబాల్లో ఎంతమంది బిడ్డలు ఉంటే అంత మంది బిడ్డలకు తల్లికి వందనంతో ప్రతి ఒక్కరు అకౌంట్లో 13 వేల రూపాయలను జమచేసి 2000 రూపాయలను మా బిడ్డలకు సంబంధించిన స్కూల్ అభివృద్ధికి వాడుకునే విధంగా ఏర్పాటు చేసిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అందుకే వారి చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించాం అదేవిధంగా వారికి రుణపడి ఉంటామని అన్నారు. ఇద్దరు బిడ్డలకి తల్లికి వందనం వచ్చిన సందర్భంగా వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కార్యక్రమంలో మాట్లాడుతూ గతంలో మాకు ఒక బిడ్డకి వచ్చింది మరి ఈరోజు ఇద్దరు బిడ్డలకు మాకు తల్లికి వందనం డబ్బులు రావడం ఆనందంగా ఉంది దానికి సంబంధించి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో వైసిపి పాలనలో మాకు అందరు బిడ్డకి అమ్మ ఒడి ఇస్తామని చెప్పి ఒకరికి ఇచ్చి మోసం చేశారన్నారు. అనంతరం రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి మాట్లాడుతూ ఈరోజు రాష్ట్ర ఇబ్బందుల్లో ఉన్న కష్టాలు నష్టాల్లో ఉన్న మరి ఇచ్చిన మాట ప్రకారం గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు తల్లికి వందనం పేరుతో రాష్ట్రంలో 67 లక్షల 27 వేల పైచిలుకు పిల్లల విద్యకు సంబంధించి తల్లుల అకౌంట్ లోకి సుమారు 8745 కోట్లను ఒకే రోజు జమ చేసినటువంటి ప్రభుత్వ ఏదన్న ఉందంటే అది చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం అన్నారు గతంలో వైసిపి ప్రభుత్వం అమ్మ ఒడి పేరుతో జగన్మోహన్ రెడ్డి అందరు బిడ్డలకు ఇస్తానని చెప్పి ఒకే బిడ్డకు ఇచ్చి మోసం చేయడం జరిగిందన్నారు ఆరోజు జగన్మోహన్ రెడ్డి 42 లక్షల మందికి అమ్మఒడి ఇస్తే ఈరోజు చంద్రబాబు నాయుడు లోకేష్ 67 లక్షల 27 వేల మంది కి తల్లికి వందనం ఇచ్చి అందరు బిడ్డల్ని చదువుకి ఆగకుండా వెళ్లే విధంగా ఏర్పాటు చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడు గారిది కూటమీ ప్రభుత్వం అన్నారు ఆరోజు వైసిపి ప్రభుత్వం 5000 కోట్లు ఖర్చు చేస్తే ఈరోజు చంద్రబాబు నాయుడు గారు 8745 కోట్లు పైచిలుకు ఖర్చు చేయడం జరిగిందన్నారు కాబట్టి అటువంటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి మీరంతా కూడా ఆశీస్సులు ఇచ్చి పది కాలాల పాటు కాపాడుకోవాలని గురవారెడ్డి అన్నారు ఎంతో సంతోషంగా ఈరోజు చదువుకునే పిల్లలు తల్లులు కుటుంబాలు ఆనందంగా ఉన్నారని అన్నారు అదేవిధంగా అన్నదాత సుఖీభవ కూడా మొదటి విడత 20వ తారీఖున రైతులు ఖాతాల్లో చంద్రబాబు జమ చేస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో పెన్షన్లకే సంవత్సరంలో 34 వేల కోట్లను ఖర్చుపెట్టిన సంక్షేమ ప్రభుత్వం చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రభుత్వం అన్నారు సంక్షేమాన్ని అభివృద్ధిని సమపాళ్లల్లో అందించే సామర్థ్యం ఉన్న మహానేత ఒక పరిపాలన అధ్యక్షుడు నిరంతరం ప్రజల కోసం తపన పడే నాయకుడు నారా చంద్రబాబునాయుడు గారు అన్నారు కాబట్టి ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడుది అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురవారెడ్డి తోపాటు గ్రామ పార్టీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం యాదవ్ పార్టీ నాయకులు ధనంజయులు శంకర్ రెడ్డి దామోదర్ రెడ్డి వెంకటేష్ మురళి విద్యా కమిటీ చైర్మన్ చెంచు రెడ్డి వైస్ చైర్మన్ శారద మహిళా నాయకులు మునెమ్మ పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం

## చంద్రబాబు చిత్ర పటానికి విద్యార్థుల క్షీరాభిషేకం, పాల్గొన్న టీడీపీ ఇన్చార్జి మీనాక్షీ నాయుడు

ఆదోని, (చైతన్యరథం): నియోజకవర్గంలో ఆదోని నియోజవర్గ టీడీపీ ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు టీడీపీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో తల్లికి వందనం డబ్బులు పడిన విద్యార్థులు ఉమాపతి నాయుడు ఆఫీస్ దగ్గరికి వచ్చి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. డబ్బులు పడిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, మీనాక్షి నాయుడుకు, ఉమాపతి నాయుడుకు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడుతూ ఒకేరోజు పదివేల కోట్ల రూపాయలు పైగా తల్లుల ఎకౌంట్లో జమ చేయడం దేశ చరిత్రలో ఒక రికార్డు అన్నారు. ప్రతి ఒక్కరూ గర్వపడే విధంగా సుపరిపాలనకు తొలి అడుగులోనే సూపర్ సిక్స్ హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. వైసీపీ ఎంతమంది పిల్లలు ఉన్నా అమ్మవడి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక ఒక్కరికే అని మోసం చేశారన్నారు. చంద్రబాబు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ నలుగురు పిల్లల ఉన్న తల్లులకు కూడా తల్లికి వందనం అమలు చేస్తూ ఎకౌంట్లో 60 వేల రూపాయలు జమ చేశారన్నారు. పాతిక లక్షల మందికి అమ్మ ఒడి డబ్బులు ఎగ్గొట్టిన జగన్మోహన్ రెడ్డి ఏ ముఖం పెట్టుకొని ప్రజల్లోకి వస్తున్నాడని నిలదీశారు. అన్నదాత సుఖీభవ డబ్బులు కూడా రైతుల ఎకౌంట్లో ఈ నెలలోనే జమ చేస్తామన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందన్నారు. అన్న క్యాంటీన్లతో కూటమి ప్రభుత్వం ప్రతిరోజు లక్షలాదిమంది పేదల ఆకలి తీరుస్తుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏడాదికి 34 వేల కోట్లు ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ లబ్ధిదారులకు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. విశాఖ ఉక్కుకు కేంద్ర నిధులు సాధించడంతోపాటు.. విశాఖ రైల్వే జోన్ కూడా తొలి ఏడాదిలోనే సాధించిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. పాతిక లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకువస్తున్నారు. సన్న బియ్యంతో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అందించిన ఘనత మంత్రి నారా లోకేష్‌దన్నారు. విద్యాశాఖపై రాజకీయ ప్రభావం కనిపించకుండా నోట్ బుక్స్, పుస్తకాల పై రాజకీయ నేతల బొమ్మలకు చరమగీతం పాడి.. మధ్యాహ్నం భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు ఆరోగ్యవంతంగా ఉండడమే లక్ష్యంగా లోకేష్ పనిచేస్తున్నారన్నారు. పాఠశాలలు ప్రారంభం రోజే తల్లికి వందనం నిధులు జమతోపాటు.. పుస్తకాలు, నాణ్యమైన కిట్లు మంత్రి నారా లోకేష్ అందించారన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఏడాదిలో రికార్డు స్థాయిలో 400 కోట్ల రూపాయలు బాధితులకు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.





# సాక్షి పత్రిక ఛానల్ మూసేయాల్సిందే

## అనంతలో నిరసన ప్రదర్శన

అనంతపురం, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగు మహిళలు డిమాండ్ చేశారు. సాక్షి పత్రిక బ్యాన్ చేయాలంటూ అనంతపురం నగరంలో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన చేపట్టారు. ఎమ్మెల్యే దగ్గుపాటి సూచనల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో తెలుగు మహిళలు, తెలుగుయువత, టీఎన్ఎస్ఎఫ్, అనుబంధ సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులు పట్టుకుని నిరసన ప్రదర్శన నిర్వహించారు. సాక్షి ప్రతులను దహనం చేశారు. తెలుగు మహిళలు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డికి మహిళలంటే కనీస గౌరవం లేదన్నారు. టీడీపీ నాయకులు రాష్ట్రంలో మహిళలను వేశ్యలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దీనికి జగన్ రెడ్డి, భారతి రెడ్డిలు నైతిక బాధ్యత వహించారన్నారు. వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సాక్షి పత్రిక, ఛానల్ బ్యాన్ చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని తెలుగు మహిళలు స్పష్టం చేశారు.



# మాగంటి గోపీనాథ్ మరణం బాధాకరం

## హైదరాబాద్ లోని మాగంటి ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే సునీత, కుటుంబ సభ్యులకు పరామర్శ గుర్తుకొచ్చిన అనుబంధం



హైదరాబాద్, (చైతన్యరథం): సినీ నిర్మాత, తెలంగాణలోని జూబ్లీహిల్స్ శాసభసభ్యుడు మాగంటి గోపినాథ్ మృతి చాలా బాధాకరమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. గత వారంలో అనారోగ్యానికి గురై మరణించిన నేపథ్యంలో హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి ఎమ్మెల్యే సునీత వెళ్లారు. అయన చిత్రపటానికి ఘనంగా నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తొలిసారి తెలుగుదేశం పార్టీ నుంచే ఆయన ఎమ్మెల్యేగా గెలిచారని ఈ సందర్భంగా సునీత అన్నారు. సినీ నిర్మాతగా ఆయన పేరు గడించారని స్వతహాగా ఎంతో మంచి వ్యక్తిగా, అందరితో సన్నిహితంగా ఉండేవారని గుర్తు చేసుకున్నారు. ప్రత్యేకించి మా కుటుంబంతో మాగంటికి ఎంతో అనుబంధం ఉందన్నారు. తమ కుటుంబంలో జరిగిన శుభాకార్యాలకు హాజరయ్యారని సునీత అన్నారు. ఎప్పుడు కనిపించినా ఎంతో ఆప్యాయంగా పలుకరించే వారన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఎమ్మెల్యే సునీత ఆకాంక్షించారు.

# తల్లికి వందనం పథకం చారిత్రాత్మకం

## సత్యసాయి జిల్లా తెలుగుయువత ఆర్గనైజింగ్ సెక్రటరీ ధర్మవరం తిరుమలేశ్



పుట్టపర్తి, (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో అర్హత ఉన్న ప్రతి విద్యార్థికి తల్లికివందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది ఉంటే అంత మంది విద్యార్థులకు రూ.15 వేల రూపాయలు విద్యార్థి తల్లి అకౌంట్లో డబ్బులు జమ చేస్తామని చెప్పిన విధంగా డబ్బులు జమచేయడం ఒక చారిత్రత్మకం అని తెలుగుయువత జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ధర్మవరం తిరుమలేశ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ఉన్న విద్యార్థుల తల్లితండ్రుల కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విద్యా శాఖ మంత్రి నారా లోకేషకు పాలాభిషేకం తో హర్షం వ్యక్తం చేయడం జరుగుతుంది అన్నారు.కూటమి ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది ఉంటే అందరికీ తల్లికి వందనం ఇవ్వడం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులు తరపున కూటమి ప్రభుత్వానికి తెలుగుయువత సత్యసాయి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ధర్మవరం తిరు మలేశ్ ప్రత్యేక కృతజ్ఞత తెలిపారు.

# మంత్రి లోకేష్ సవాలును స్వీకరించే దమ్ములేదు

## వైసీపీ విమర్శలపై ఎమ్మెల్యే దగ్గుపాటి ఆగ్రహం

అనంతపురం. (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుంటే.. దాన్ని జీర్ణించుకోలేక వైసీపీ నాయకులు ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లికి వందనం విషయంలో మంత్రి నారా లోకేష్ పై చేస్తున్న విమర్శలను మీద ఆయన తీవ్రంగా స్పందించారు. తల్లికి వందనం పథకానికి సంబంధించి గత ప్రభుత్వం ఏ నిబంధనలైతే అమలు చేసిందో, అవే నిబంధనలను తాము కూడా పాటిస్తున్నామన్నారు. 'తల్లికి వందనం' పథకం కింద 67.27 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.8,745 కోట్లను జమ చేసిందన్నారు. మీ ప్రభుత్వ హయాంలో ఇంట్లో ఎంత మంది పిల్లలున్నా.. అందరికీ తల్లికి వందనం ఇస్తామని చెప్పి.. మోసం చేసిన సంగతి ప్రజలు మర్చిపోలేదన్నారు. అప్పట్లో చాలా మందికి కోతలు విధించి.. ఏదో అందరికీ ఇస్తున్నట్టు గొప్పలు చెప్పుకున్నారన్నారు. ఈ పథకంపై కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతిక హక్కు మీకు లేదన్నారు. గతంలో పాఠశాల నిర్వహణ, అభివృద్ధి కోసం ప్రతి విద్యార్థి నుంచి 2వేలు రూపాయలు తీసుకున్నారని.. అసలు ఆ డబ్బు ఏమైందో కూడా సమాధానం చెప్పాలన్నారు. తాము ముందే చెప్పినట్టుగా ఆ 2వేలు దేనికి ఖర్చు చేస్తున్నామనేది మంత్రి లోకేష్ చాలా స్పష్టంగా చెప్పారన్నారు. అయితే దాన్ని ఆయన్ని ఖాతాలోకి వేసుకుంటున్నారని ఏ విధంగా ఆరోపణలు చేస్తారన్నారు. అసలు దీనికి మీ వద్ద ఏమైనా ఆధారాలు ఉన్నాయా అని నిలదీశారు. 24గంటల్లో దీనికి సమాధానం చెప్పమంటే వైసీపీ నాయకులంతా పారిపోయారన్నారు. కచ్చితంగా దీనిపై న్యాయపరంగా ముందుకెళ్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా మీ తప్పు ఒప్పుకుని క్షమాపణ చెప్పాలని వైసీపీ నాయకులకు ఎమ్మెల్యే సూచించారు.





మంత్రి పొంగూరు నారాయణను, కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సోదరులు కోటారెడ్డి కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు చెముకుల కృష్ణ చైతన్య, బత్తుల హరికృష్ణ, రావెళ్ళ వీరేంద్ర నాయుడు, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, మంగమూరి శ్రీధర్ రెడ్డి, ముంగమూరు చైతన్య రెడ్డి, అడపాల అనీష్ రెడ్డి, శ్యామ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఎయిరిండియా విమాన ప్రమాదం..

# 279కి చేరిన మృతుల సంఖ్య



అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదంలో మృతుల సంఖ్య పెరిగింది. మరో ఐదుగురు మృతిచెందారు. దీంతో మృతు ల సంఖ్య 279కి చేరింది. గాయపడినవారు సివిల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. విమాన ప్రమాదంలో 241 ప్రయాణికు లు, 38 మంది బిజె మెడికల్ కళాశాల ప్రాంగణంలో మృతిచెం దారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచా రం. ప్రస్తుతం కాలిన గాయాలతో అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో బాధితులు చికిత్స పొందుతున్నారు.

**డీఎన్ఏ పరీక్షలు..**

మరోవైపు సివిల్ ఆసుపత్రిలో మృతదేహాల అప్పగింత కొనసాగు తోంది. డీఎన్ఏ పరీక్షల ఫలితాల ఆధారంగా ఆదివారం విమాన ప్రమాద ప్రయాణికుల మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు, బంధువులకు అధికారులు అప్పగిస్తున్నారు. కాగా చాలా మృత దేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోయిన నేపథ్యంలో కుటుంబ సభ్యుల డీఎన్ఏతో సరిపోల్చి నిర్ధారించే ప్రక్రియ కొనసాగుతోంది. ఇది పూర్తవగానే మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తారు. ప్రమాదంలో 241 మంది ప్రయాణికులు మరణించినట్లు ఎయిరిండియా ఇప్పటికే ప్రకటించింది. మిగతా వారు వైద్య కళా శాల విద్యార్థులు, వైద్యులు, వారి కుటుంబసభ్యులు, హాస్టల్ మెస్ లో పనిచేస్తున్న వారు ఉన్నారు. ప్రమాద స్థలంలో సహాయక చర్య లు, శిథిలాల తొలగింపు ప్రక్రియ కొనసాగుతోంది. ప్రమాద స్థలా న్ని జాతీయ భద్రతాదళం (ఎన్ఎస్‌జీ), జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) బృందాలు కూడా క్షుణ్ణంగా పరిశీలించినట్టు సమాచారం.

**ఉన్నతస్థాయి కమిటీ...**

కాగా ఎయిరిండియా విమానం కూలిపోవడానికి కారణాలను పరిశీలించేందుకు కేంద్ర హెూంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్టు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ కమిటీ సోమవారం సమావేశమై విమాన ప్రమాదంపై విచారణ చేపడుతుందని.. 3 నెలల్లో విచారణ పూర్తి చేసి సమగ్ర నివేది క సమర్పిస్తుందని అన్నారు. విమాన ప్రమాదాలను నివారించ డానికి ప్రస్తుతం అనుసరిస్తున్న కార్యాచరణ ప్రణాళికను పరిశీలి స్తుందని, భవిష్యత్తులో భద్రతా చర్యల కోసం చేపట్టాల్సిన సమగ్ర, విధాన ఆధారిత రోడ్‌మ్యాప్‌ను కూడా రూపొందిస్తుందని చెప్పారు.

### మాజీ సీఎం విజయ్‌రూపానీ మృతదేహం గుర్తింపు



ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో చాలా మంది గుర్తు పట్టలేనంతగా కాలిపోయి చనిపోయారు. ఎవరి బాడీ ఎవరిదో గుర్తించటం కష్టంగా మారింది. ఈ నేపథ్యంలో డీఎన్ఏ పరీక్షలతో మృతదేహాలను గుర్తించే పనిలో పడ్డారు అధికారులు. అహ్మదాబాద్ సివిల్ ఆస్పత్రిలో డీఎన్ఏ పరీక్షలు జరుగుతున్నాయి. వైద్యుల బృందం చనిపోయిన వారి కుటుంబ సభ్యుల నుంచి శాంపిల్స్ సేకరించి టెస్టులు నిర్వహిస్తోంది. డీఎన్ఏ టెస్టుల ద్వారా నిన్నటి వరకు 15మందిని గుర్తించారు. తాజాగా, గుజరాత్ మాజీ ముఖ్య మంత్రి విజయ్ రూపానీ మృతదేహాన్ని వైద్యులు గుర్తించారు. ఆయన మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. విమానం ప్రమాదంలో విజయ్ రూపానీ కూడా చనిపోయారు. లండన్‌లో ఉన్న కుటుంబ సభ్యులను కలుసుకోవడానికి వెళుతూ మృత్యు ఒడిలోకి చేరుకున్నారు. విజయ్‌రూపానీ మృతిపై భారత ప్రధాని నరేంద్ర మోదీ దిగ్ర్భాంతి వ్యక్తం చేశారు. విజయ్‌రూపానీ ఇంటికి వెళ్లారు. కుటుంబసభ్యులను పరామర్శించారు.

### మరో ఎయిరిండియా విమానంలో సాంకేతిక లోపం

న్యూఢిల్లీ: గుజరాత్‌లో ఎయిరిండియా విమానం కుప్పకూలి దగ్ధమైన ఘటనలో దాదాపు 274 మంది మరణించారు. ఈ ఘటన మరువక ముందే మరో ఎయిరిండియా విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో ఈ విమానం ఎయిర్ పోర్ట్‌లో నిలిచిపోయింది. ఆదివారం ఉత్తరప్రదేశ్‌లోని ఘజియా బాద్ నుంచి కోల్‌కతా వెళ్లవలసిన విమానంలో సాంకేతిక సమ స్య తలెత్తింది. ఆ క్రమంలో విమానాన్ని అధికారులు ఎయిర్ పోర్ట్‌లో నిలిపివేశారు. దీంతో ఈ ఎయిర్‌పోర్ట్‌లో ప్రయాణికులు పడిగాపులు పడుతున్నారు. అయితే ఈ విమానం బయలుదేరే ముందే ఈ విషయాన్ని పైలెట్ గుర్తించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలిపారు. దీంతో విమానంలో సాంకేతిక లోపం ఎక్కడ తలెత్తిందనే అంశాన్ని నిపుణుల బృందం గుర్తించే పనిలో ఉంది. ఈ నేపథ్యంలో ఘజి యాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ప్రయాణికులు వేచి ఉన్నారు.

ఇక ఈ విమానం ఎప్పుడు బయలుదేరుతుందనే విషయాన్ని మాత్రం అధికారులు స్పష్టమైన ప్రకటన చేయకపోవడంతో వారంతా తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఇటీవల గుజరాత్‌లోని అహ్మదాబాద్ నుంచి లండన్ బయలుదేరిన విమానం టెకాఫ్ అయిన కొన్ని నిమిషాలకు కుప్పకూలి దగ్ధమైంది. ఈ విమానం మెడికోల హాస్టల్‌పై కూలడంతో.. విమానంలోని ప్రయాణిస్తున్న 230 ప్రయాణికుల్లో ఒక్కరు మినహా మిగిలిన అందరు మరణిం చారు. అలాగే విమాన సిబ్బంది 12 మంది మృతిచెందారు. ఇక మెడికో హాస్టల్‌పై విమానం కూలడంతో 33మంది మెడికోలు మరణించినట్లు సమాచారం. ఈ ఘటన కారణంగా ఎయిర్ ఇండియాకు చెందిన విమానాలను సాంకేతిక బృందాలు ముమ్మ రంగా తనిఖీలు చేపట్టాయి. ఇంకోవైపు విమాన ప్రయాణం చేయాలంటే పలువురు ప్రయాణికులు జంకుతున్నట్లు ఓ ప్రచా రం అయితే సాగుతోంది.

# నదిపై వంతెన కూలి ఆరుగురు మృతి

## 25 మంది గల్లంతు.. పూణే జిల్లాలో మరో విషాదం



మహారాష్ట్ర: గుజరాత్ ఎయిర్ ఇండియా ఘటన మరువక ముం దే.. మహారాష్ట్ర పూణే జిల్లాలో మరో ఘోర విషాదకర ఘటన చోటు చేసుకుంది. ఇంద్రాయణి నదిపై ఉన్న వంతెన కుప్పకూల డంతో ఆరుగురు మరణించగా.. మరో 25 మంది గల్లంతయ్యా రు. ఈ ఘటన పూణే జిల్లాలోని కుందమల గ్రామ సమీపంలోని పింప్రి చించ్వాడ్ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. సమాచారం తెలుసుకున్న స్థానిక పోలీసులు, రక్షణ బృందాలు వెంటనే సహా యక చర్యలు చేపట్టారు. సండే కావడంతో గత నాలుగు రోజులు గా పూణే ప్రాంతంలో భారీ వర్షం కురుస్తోంది. అందువల్ల ఇంద్రా యణి నది నీటి ప్రవాహం పెరిగింది. ఆదివారం కావడంతో ఆ ప్రదేశానికి పెద్ద సంఖ్యలో పర్యాటకులు వచ్చారు. దీంతో ఆ పాత వంతెన జనాల బరువు తట్టుకోలేక కూలి పోయిందని అధికా రులు ప్రాథమికంగా చెబుతున్నారు.

మరోవైపు పర్యాటకుల భద్రత కోసం ప్రభుత్వం ఎటువంటి చర్యలూ తీసుకోలేదని పలువురు ఆరోపిస్తున్నారు. కుండమల ఒక పర్యాటక ప్రదేశం. ఈ ప్రాంతం ప్రమాదకరమని చెబుతారు. కానీ వర్షాకాలంలో ముఖ్యంగా శని, ఆదివారాల్లో ఈ ప్రదేశం పర్యాటకులతో బిజీ గా మారిపోతుంది. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసా గుతున్నాయి. పింప్రి-చించ్వాడ్ పోలీసులు, స్థానిక అధికారులు, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలు రక్షణ కార్యకలాపా ల్లో పాల్గొంటున్నాయి. గల్లంతైన వ్యక్తుల కోసం గాలింపు చర్య లు కొనసాగుతున్నాయి. గాయపడిన వారిని సమీపంలోని ఆసు పత్రులకు తరలించారు. మహారాష్ట్ర ప్రభుత్వం ఈ ఘటనను సీరియస్‌గా తీసుకుని, వెంటనే సహాయక చర్యలను ముమ్మరం చేయాలని ఆదేశించింది.

**సీఎం స్పందన**

మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఈ ఘటనపై విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం ప్రకటించే అవకాశం ఉంది. అదనంగా వంతెన కూలిపోవడానికి గల కారణాలను లోతుగా విచారించేందుకు ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటన రాష్ట్రం లోని పాత వంతెనల భద్రత, నిర్మాణ నాణ్యతపై మరోసారి ప్రశ్నల ను లేవనెత్తింది. ఈ దుర్ఘటన రాష్ట్రంలోని ఇతర వంతెనల పరిస్థితి ని పరిశీలించాల్సిన అవసరాన్ని సూచిస్తోంది.

# జిప్‌లైన్ తెగి కింద పడ్డ బాలిక

## 30 అడుగుల ఎత్తు నుంచి పడి...

జిప్‌లైన్ తెగడంతో ఓ బాలిక కింద పడి తీవ్రగాయాలపాలైన ఘటన మనాలీలో వెలుగు చూసింది. దాదాపు 30 అడుగుల ఎత్తు నుంచి కింద పడ్డ బాలికకు పలు చోట్ల ఫ్రాక్చర్‌లు అయ్యా యి. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతోంది. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌కు చెందిన బాలిక (12) త్రిష బిజ్వే మనాలీలో విహారయాత్రకు వెళ్లిన సందర్భంగా ఈ ప్రమాదం జరిగింది. జిప్‌లైన్ ద్వారా లోయమీదుగా కిందకు వస్తుండగా ఒక్కసారిగా తాడు తెగింది. దీంతో, చిన్నారి దాదాపు 30 అడుగుల ఎత్తు నుంచి లోయలో పడిపోయింది. చిన్నారిని తీవ్రగాయాలయ్యాయని కుటుంబసభ్యులు తెలిపారు. శస్త్ర చికిత్స కూడా జరిగిందని అన్నారు. ప్రస్తుతం చిన్నారి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్టు బాధిత బాలిక తండ్రి తెలిపారు. ఇదిలా ఉంటే.. ఆదివారం ఉత్తరాఖండ్‌లో హెలికాప్టర్ కుప్పకూలింది. డెహ్రాడూన్ నుంచి కేదార్‌నాథ్ వెళ్తున్న సమయంలో గౌరికుండ్, త్రిజుగి నారాయణ్ మధ్య హెలికాప్టర్ కూలిపోయింది. ఇది ఆర్యన్ కంపెనీకి చెందిన హెలికాప్టర్ అని తెలుస్తోంది. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతిచెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రతికూల వాతావరణమే ప్రమాదానికి కార ణంగా సమాచారం. అంతకు మునుపు మరో హెలికాప్టర్ కూడా ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. ఈ వరుస ప్రమాదా లపై రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి సీరియస్ అయ్యా రు. హెలీ సర్వీసులపై స్పెషల్ ఆపరేషన్ ప్రొసీజర్ సిద్ధం చేయాలని ఆదేశించారు.



# సైప్రస్ చేరుకున్న మోదీ



మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ నేడు ద్వీప దేశమైన సైప్రస్‌కు చేరుకున్నారు. దేశాధ్యక్షుడు నికోస్ క్రిస్టోడోలైడ్స్ ఆయనకు స్వాగతం పలికారు. రెండు రోజులపాటు పర్యటన కొనసాగనుంది. 23 ఏళ్ల తర్వాత ఓ భారత ప్రధాని సైప్రస్‌లో పర్యటించడం ఇదే మొదటిసారి. ఇందులో భాగంగా క్రిస్టోడోలైడ్స్‌తో మోదీ సమావేశం కానున్నారు. వాణిజ్యం, సాంకేతికత, రక్షణ, పునరుత్పాదక ఇంధనం, కౌంటర్ టెర్రరిజం తదితర రంగాల్లో సహకారాన్ని మరింత పెంపొందించుకునే దిశగా చర్చలు జరపనున్నారు. మూడు దేశాల పర్యటనకు బయల్దేరే ముందు ప్రధాని మోదీ ఓ ట్వీట్ చేస్తూ.. మధ్యధరా, ఈయూ ప్రాంతంలో సైప్రస్‌ను విలువైన భాగస్వామిగా పేర్కొన్నారు. ఈ పర్యటన ఇరుదేశాల మధ్య వాణిజ్యం, సాంస్కృతికంవంటి కీలక రంగాల్లో సంబంధాలను మరింత పెంపొదిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా.. ఇజ్రాయెల్- ఇరాన్ పరస్పర దాడుల కారణంగా పశ్చిమాసియాలో గగనతల ఆంక్షల నేపథ్యంలో ప్రధాని

## ప్రధాని మూడు దేశాల పర్యటన ప్రారంభం

మోదీ విమానం అరేబియా సముద్రం, ఆఫ్రికా గగనతలం మీదుగా సైప్రస్‌కు చేరుకున్నట్టు సమాచారం.

సైప్రస్ నుంచి ప్రధాని మోదీ నేరుగా కెనడాకు వెళ్తారు. ఆ దేశ ప్రధాని మార్క్ కార్నీ ఆహ్వానం మేరకు జూన్ 16-17న కననాస్కిస్‌లో జరగనున్న జీ-7 సదస్సుకు హాజరుకానున్నారు. ఈ సదస్సులో ప్రధాని మోదీ పాల్గొనడం వరుసగా ఆరోసారి. ఇందులో భాగంగా జీ-7 దేశాధినేతలతో సమావేశం కానున్నారు. జీ-7 దేశాల్లోని అంతర్జాతీయ సంస్థల అధిపతులతో ఇంధన భద్రత, కీలక అంతర్జాతీయ సమస్యలు, సాంకేతికత, ఆవిష్కరణలపై చర్చలు జరపనున్నారు. తిరుగు ప్రయాణంలో భాగంగా జూన్ 18న మోదీ ఐరోపాలోని క్రొయేషియాకు వెళ్లనున్నారు. ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి.

# అనూహ్య దాడులుంటాయ్..ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక

ఇరాన్‌పై ఇజ్రాయెల్ చేస్తున్న భీకర దాడుల్లో అమెరికా ప్రమేయం లేదని ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. అయినా లెక్కచేయకుండా అమెరికాపై దాడికి తెగబడితే తమ సాయుధ దళాలు మునుపెన్నడూ కనీవినీ ఎరుగని స్థాయిలో.. టెహ్రాన్‌పై విరుచుకుపడతాయని హెచ్చరించారు. ఇరాన్ ఏరూపంలో దాడి చేసినా తాము పూర్తిశక్తితో వాటిని తిప్పి కొడతామన్నారు. టెహ్రాన్- టెల్ అవీవ్ మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఆపడం తనకు చాలా ఈజీ అని ట్రంప్ పేర్కొన్నారు. తాను తలుచుకుంటే ఈ సంఘర్షణను వెంటనే ముగించగలనని తెలిపారు.

ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ పూర్తిగా నాశనమవ్వకముందే తమతో అణు ఒప్పందం చేసుకోవాలని ట్రంప్ ఇప్పటికే టెహ్రాన్‌ను హెచ్చరించారు. ఈ మారణ హోమం ఇలాగే కొనసాగితే ఇరాన్‌లో ఏమీ మిగలదన్నారు. ఒకప్పుడు ఇరానియన్ సామ్రాజ్యంగా పేరొందిన దేశాన్ని కాపాడుకోవాలంటే అక్కడి పాలకులు ముందుకు రావాలని పేర్కొన్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో అగ్రరాజ్యంతో చర్చలు అర్థరహితమని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ స్పష్టంచేశారు. ఒకవైపు తమపై దాడులకు మద్దతునిస్తూ.. మరోవైపు అణు ఒప్పందంపై చర్చలకు ఆహ్వానించడం సరికాదన్నారు. తాము ఇజ్రాయెల్‌పై చేస్తున్న దాడులను ఆపడానికి అమెరికా, యూకే, ఫ్రాన్స్‌వంటి దేశాలు ఇజ్రాయెల్‌కు సహకరిస్తే ఆయా దేశాలకు చెందిన స్థావరాలపై దాడులు చేస్తామన్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్ మరోసారి ఇరాన్‌కు హెచ్చరికలు జారీ చేశారు. కొద్ది రోజులుగా ఇరాన్, అమెరికా మధ్య అణుఒప్పందం కోసం ఒమన్ మధ్యవర్తిత్వంలో చర్చలు జరుగుతున్నాయి. దీనిపై ఇప్పటివరకు ఇరుదేశాల మధ్య 5 భేటీలు జరిగినప్పటికీ ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదు. ప్రస్తుతం ఇజ్రాయెల్- ఇరాన్ల మధ్య కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో ఒమన్‌లో ఆదివారం జరగాల్సిన ఆరో విడత చర్చలను రద్దు చేసుకున్నారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద గ్యాస్ ఉత్పత్తి కేంద్రంపై ఇజ్రాయెల్ దాడి

పశ్చిమాసియా ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య దాడులు కొనసాగుతున్నాయి. టెహ్రాన్ ప్రధాన ఆర్థిక జీవనాడి అయిన ది సౌత్ పార్స్ క్షేత్రంపై దాడి చేసింది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద గ్యాస్ క్షేత్రం. టెహ్రాన్‌లోని ఇరాన్ అణు కేంద్రాలు సహా 150కి పైగా లక్ష్యాలపై ఇజ్రాయెల్ విరుచుకుపడింది. ఇరాన్ చమురు మంత్రిత్వ శాఖ అధికారులు మీడియాతో మాట్లాడుతూ... టెల్‌అవీవ్ దాడుల్లో షహ్రాన్‌లోని భారీ గ్యాస్ క్షేత్రం కూడా ధ్వంసమయినట్టు తెలిపారు. 11 నిల్వ ట్యాంకులు ఒకదాని తర్వాత ఒకటి పేలిపోతుండడంతో భారీగా అగ్నికీలలు ఎగసిపడుతున్నాయని పేర్కొన్నారు. దీనివల్ల సమీప నివాస ప్రాంతాలకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. గ్యాస్ క్షేత్రాలపై దాడి ఆ దేశ ఆర్థిక పరిస్థితులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య దాడులు కొనసాగుతున్నాయి. తాజా దాడుల్లో ఇజ్రాయెల్ క్షిపణి ఓ నివాస భవనాన్ని లక్ష్యంగా చేసుకోవడంతో 29మంది పిల్లలతో సహా 60మంది మరణించినట్లు ఇరాన్ అధికారులు తెలిపారు. ఇజ్రాయెల్‌లోని గలిలీ ప్రాంతంలోని ఒక అపార్ట్మెంట్ భవనంపై టెహ్రాన్ చేసిన ప్రతిదాడుల్లో నలుగురు పౌరులు ప్రాణాలు కోల్పోయారు. శనివారం ఇరుదేశాలు పరస్పరం దాడులకు పాల్పడ్డాయి. టెహ్రాన్ లక్ష్యంగా యుద్ధ విమానాలు, మిస్సైళ్లతో ఇజ్రాయెల్ విరుచుకుపడగా... టెల్ అవీవ్‌పై ఇరాన్ ఐదు విడతల్లో వందల క్షిపణులను ప్రయోగించింది. రెండో రోజు ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్‌లోని పలు కీలక స్థావరాలు సహా నతాంజ్ అణు కేంద్ర ఉపరితల భాగం ధ్వంసమైంది. నేలమాళిగలో ఉన్న ఈ అణు శుద్ధి కేంద్రం ఇరాన్‌కు అత్యంత కీలకమైనది. టెహ్రాన్‌కు వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న ఫోర్డో అణుశుద్ధి కేంద్రంలోనూ పేలుళ్లు సంభవించాయి.

## ఇరాన్ అణుకేంద్రాలు దెబ్బతిన్నాయి: ఐఏఈఏ

ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ అణుస్థావరాలు ఘోరంగా దెబ్బతిన్నాయని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ ధ్రువీకరించింది. ఈమేరకు ఆ సంస్థ డైరెక్టర్ జనరల్ గ్రోస్సీ ఐరాస భద్రతా మండలికి వెల్లడించారు. ఇజ్రాయెల్ ధ్వంసం చేసిన వాటిల్లో నతాంజ్‌లోని ప్రధాన అణు ఇంధన కేంద్రం ఉందన్నారు. ఇస్ఫహాన్‌లోని యురేనియం కన్వర్షన్ కేంద్రం కూడా తీవ్రంగా దెబ్బతిందన్నారు. ఇస్ఫహాన్‌లోనే ఇరాన్ యురేనియంను సెంట్రిఫ్యూజ్‌లో వాడటానికి అవసరమైన ఫీడ్‌గా స్టాక్ మారుస్తుంది. అణ్వాయుధాలకు అవసరమైనట్లు యురేనియం ఐసోటోప్‌లను ఈ ప్రక్రియలో విడదీస్తారు. ఈ దాడులవల్ల అణుకేంద్రం మూతపడటంతోపాటు.. ఉత్పత్తిపైనా ప్రభావం పడనుంది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి తీసిన చిత్రాల్లో ఇరాన్ అణు స్థావరాలు దెబ్బతిన్నట్టు స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా న్యూక్లియర్ సైట్స్‌కు విద్యుత్తు అందే వ్యవస్థలు కూడా ధ్వంసమైనట్లు అంచనా వేస్తున్నారు. యురేనియంను శుద్ధిచేసే సెంట్రిఫ్యూజులు పనిచేయడానికి ఈ వ్యవస్థ అత్యంత కీలకం. ప్రస్తుతానికి అక్కడ రేడియేషన్ లీకేజీ లేదని ఐఏఈఏ వెల్లడించిన విషయం తెలిసిందే.

### ఆ స్థావరాలపై దాడులు చేశాం: ఇజ్రాయెల్

మరోవైపు ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య దాడులు కొనసాగుతున్నాయి. టెహ్రాన్‌లోని ఇరాన్ న్యూక్లియర్ వెపన్స్ ప్రాజెక్టుపై వరుస దాడులు చేసినట్టు ఇజ్రాయెల్ తెలిపింది. ఈమేరకు ఐడీఎఫ్ 'ఎక్స్' ఖాతాలో పోస్టు చేసింది. ఇరాన్‌కు చెందిన మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ హెడ్ క్వార్టర్స్, ఎస్‌పీఎన్‌డీ న్యూక్లియర్ ప్రాజెక్టు హెడ్ క్వార్టర్స్‌పై దాడులు చేసినట్టు అందులో పేర్కొంది. ఇజ్రాయెల్‌లోని పలు నగరాల్లో సైరన్ల మోతతో లక్షలాది ప్రజలు షెల్టర్లకు పరుగులు పెట్టినట్లు వివరించింది.

# సరికొత్త క్షిపణి ప్రయోగించాం: ఇరాన్

ఇజ్రాయెల్‌పై అత్యాధునిక క్షిపణిని ప్రయోగించామని ఇరాన్ ప్రకటించింది. ఆ దేశానికి చెందిన ఫార్స్ న్యూస్ ఏజెన్సీ ఈ విషయాన్ని తెలిపింది. ఆదివారం ఇరాన్ జరిపిన క్షిపణి దాడిలో హజ్ ఖాస్సెం గైడెడ్ బాలిస్టిక్ మిసైల్‌ను వినియోగించారు. ఇరాన్ రక్షణ మంత్రి అజీజ్ నసీర్జాదా మే 4న ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ తమ వద్ద సరికొత్త బాలిస్టిక్ మిసైల్ సిద్ధమైందని ప్రకటించారు. అది అమెరికా థాడ్, పేట్రియాట్ గగనతల రక్షణ వ్యవస్థలను కూడా ఛేదించుకొని వెళ్లగలదని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇజ్రాయెల్ వీటిని కూడా వినియోగిస్తోంది. ఈ సరికొత్త క్షిపణి రేంజ్ 1200 కిలోమీటర్లుగా ఇరాన్ పేర్కొంది. దీని వార్ హెడ్ తన గమనాన్ని మార్చుకోగలదని.. అందుకే ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను ఛేదిస్తుందని వెల్లడించింది. దీనికి ఐఆర్జీసీ ఖుద్స్ ఫోర్స్ జనరల్ ఖాసిం సులేమానీ పేరు పెట్టినట్టు చెప్పింది. కాకపోతే దీనిని కచ్చితంగా ఏ ప్రదేశంపై ప్రయోగించిందో మాత్రం వెల్లడించలేదు. నిన్న రాత్రి ఇరాన్ జరిపిన క్షిపణి దాడుల్లో 200మంది గాయపడ్డారని ఇజ్రాయెల్ ప్రభుత్వం వెల్లడించింది. బెట్యాప్ ప్రాంతంలో దాదాపు 35మంది ఆచూకీ గల్లంతైందని ఆ దేశ మీడియా పేర్కొంది.


### ఆత్మరక్షణ కోసమే ప్రతిదాడులు

అణుస్థావరాలే లక్ష్యంగా గగనతల దాడులకు దిగిన ఇజ్రాయెల్‌పై అంతేస్థాయిలో ప్రతిదాడి చేసిన ఇరాన్ కీలక ప్రకటన చేసింది. కేవలం ఆత్మరక్షణ కోసమే 'టెల్ అవీవ్‌'పై దాడి చేయాల్సి వచ్చిందని పేర్కొంది. ఇస్లామిక్ రిపబ్లిక్‌పై ఇజ్రాయెల్ సైనిక చర్యను నిలిపివేస్తే.. తాము కూడా దాడులు ఆపేస్తామని ప్రకటించింది. ఈమేరకు ఆ దేశ విదేశాంగశాఖ మంత్రి అబ్బాస్ అరాక్చీ వెల్లడించారు. శనివారం అర్ధరాత్రి నుంచి ఆదివారం వరకు వందల సంఖ్యలో క్షిపణులను ఇరాన్ ఇజ్రాయెల్‌పైకి ప్రయోగించిన సంగతి తెలిసిందే. ఈ దాడిలో సుమారు 10మంది మృతి చెందగా.. 200మంది వరకు గాయపడినట్టు ఇజ్రాయెల్ వెల్లడించింది. పరిస్థితులు డిమాండ్ చేస్తే తప్ప ఇజ్రాయెల్‌లో వివాదాన్ని పొరుగుదేశాలకు విస్తరించాలని ఇరాన్ భావించడం లేదని అబ్బాస్ అరాక్చీ స్పష్టం చేశారు. మరోవైపు టెహ్రాన్ అణ్వాయుధాలు తయారు చేస్తే తమకు ముప్పుఉందని, దానిని అడ్డుకునేందుకే అణు స్థావరాలపై దాడులు చేస్తున్నామని ఇజ్రాయెల్ వాదిస్తోంది. వాటిని సమూలంగా నేలమట్టం చేసేంత వరకూ దాడులు కొనసాగిస్తామని చెబుతోంది. ఈ నేపథ్యంలో అబ్బాస్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

### ఇజ్రాయెల్ వ్యూహాత్మక తప్పిదం..

ప్రపంచంలోనే అతి పెద్ద గ్యాస్ క్షేత్రమైన 'ది సౌత్ పార్స్ క్షేత్రం'పై ఇజ్రాయెల్ దాడి చేయడంపై అబ్బాస్ తీవ్రంగా మండిపడ్డారు. ఈ క్షేత్రాన్ని ఖతార్ భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నట్టు చెప్పిన ఆయన.. ఇజ్రాయెల్ దుందుడుకు చర్యకు ఇదో





ఉదాహరణ అన్నారు. యుద్ధాన్ని విస్తరించాలన్న కాంక్షతోనే ఇలాంటి ప్రమాదకర చర్యకు పాల్పడిందని వ్యాఖ్యానించారు. "వివాదాన్ని పర్షియన్ గల్ఫ్‌వరకు లాగడం ఓ వ్యూహాత్మక తప్పిదం, యుద్ధాన్ని ఇరానియన్ భూభాగం దాటి విస్తరించాలనే ఉద్దేశంతోనే ఇజ్రాయెల్ ఇలాంటి చర్యలకు పాల్పడుతోంది" అని అబ్బాస్ అన్నారు.

### డేంజర్ లైన్ దాటేసింది

అంతర్జాతీయ చట్టాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ ఇరాన్‌లోని అణుస్థావరాలను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయెల్ ఇప్పటికే డేంజర్ లైన్

### ◆ ఇజ్రాయెల్ ఆపితే మేమూ ఆపుతాం

దాటేసిందని అబ్బాస్ అన్నారు. ఇరాన్- అమెరికా మధ్య అణు చర్చలను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఈ తరహా పరిస్థితులు ఎదురుకాకపోతే అమెరికాతో అణు ఒప్పందానికి మార్గం తెరిచే ఉండేదని అన్నారు. ఇజ్రాయెల్ దాడులకు అమెరికా మద్దతిస్తున్నట్టు తమ వద్ద ఆధారాలున్నాయని. అగ్రరాజ్యం గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోతే ఇజ్రాయెల్ తమపై దాడి చేసి ఉండేది కాదని తెలిపారు. తన తప్పు లేదని అమెరికా నిరూపించుకోవాలంటే ఇజ్రాయెల్ దాడులను బహిరంగంగా ఖండించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా టెల్ అవీవ్ చేస్తున్న దాడులపై ఐక్యరాజ్యసమితి ఉదాసీనత చూపిస్తోందని ఆరోపించారు. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించిన ఇజ్రాయెల్‌ను కాదని, పాశ్చాత్య దేశాలు ఇరాన్‌ను తప్పుబడుతున్నాయని అన్నారు.

### ఇరాన్‌తో పోరు రోజుల్లో ముగిసేదికాదు: అమెరికా

ఇరాన్‌తో మొదలైన సంక్షోభం రోజుల్లో ముగిసే విషయం కాదని అమెరికా శ్వేతసౌధం, ఇజ్రాయెల్ అధికారులు పేర్కొన్నారు. దీనికి కొన్ని వారాల సమయం పట్టొచ్చన్నారు. ఇజ్రాయెల్ చేపట్టిన ఆపరేషన్‌కు అమెరికా అనుమతి పరోక్షంగా లభించినట్టు వారు పేర్కొన్నారు.

# నేడే.. రాజాసాబ్ టీజర్



ప్రభాస్ అభిమానులు ఎప్పుడెప్పుడా? అని ఎదురు చూస్తున్న తరుణం రాబోతోంది. ఆయన కథానాయకుడిగా మారుతీ దర్శకత్వంలో రూపొందుతున్న రొమాంటిక్ కామెడీ హారర్ ఫిల్మ్ 'ది రాజా సాబ్. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న మూవీ అప్ డేట్ గురించి అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో చిత్ర నిర్మాణ సంస్థ టీజర్ అప్డేట్‌ను ఇప్పటికే వెల్లడించిన సంగతి తెలిసిందే. జూన్ 16న టీజర్‌ను విడుదల చేయనున్నట్టు తెలిపింది. ఇప్పుడు సమయాన్ని కూడా ప్రకటించింది. సోమవారం ఉదయం టీజర్ను విడుదల చేయనున్నట్టు పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ తెలిపింది. ప్రభాస్ సరికొత్త అవతార్‌లో కనిపించనున్న ఈ చిత్రం డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రభాస్ మొదటిసారి హారర్ నేపథ్యంలో ఉన్న కథలో నటిస్తుండటంతో అందరి దృష్టి 'ది రాజాసాబ్' పైనే ఉంది. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధికుమార్, సంజయ్ దత్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన వీడియోలు, పోస్టర్లు సినిమాపై ఆసక్తిని రెట్టింపుచేశాయి.






# రికార్డు కొట్టిన బాలయ్య

*నందమూరి బాలకృష్ణ నుంచి రానున్న తాజా చిత్రం "అఖండ 2". బాలయ్య పుట్టినరోజు సందర్భంగా రిలీజైన టీజర్‌తో ఒక్కసారిగా భారీ అంచనాలు పెరిగిపోయాయి. ఇక టీజర్ యూట్యూబ్‌లో అయితే టాప్‌లో ట్రెండింగ్ అవుతూ కొనసాగుతుండగా.. ఈ ట్రెండింగ్‌లో టాలీవుడ్‌లో బిగ్గెస్ట్ రికార్డు సెట్ చేసినట్టు తెలుస్తుంది. యూట్యూబ్ ట్రెండింగ్స్‌లో అత్యధిక గంటల పాటుగా ట్రెండ్ అయ్యిన ఏకైక టీజర్‌గా నిలిచి కొత్త రికార్డు అఖండ 2 సెట్ చేసిందట.*

*ఇది వరకు పుష్ప-2 టీజర్ 138 గంటలకిపైగా టాప్‌లో ట్రెండ్ అవుతూ కొనసాగగా.. దానిని 140 ప్లస్ గంటలతో క్రాస్ చేసి ఇప్పటికీ ట్రెండింగ్‌లో కొనసాగుతుంది. అయితే మన టాలీవుడ్‌లో టాప్ ట్రెండింగ్ టీజర్‌లలో బాలయ్య, ఎన్టీఆర్‌లదే డామినేషన్ కావడం విశేషం. మొత్తం టాప్ 5లో 4 నందమూరి హీరోలవే ఉన్నాయి. టాప్ 1లో అఖండ 2 ఉంటే టాప్ 3, 4 స్థానాల్లో ఎన్టీఆర్ 'జై లవకుశ', అలాగే జనతా గ్యారేజ్ టీజర్‌లు నిలవడం విశేషం. ఇలా మొత్తానికి బాబాయ్, అబ్బాయిల డామినేషనే ఉందని చెప్పాలి.*

# 'మార్కో 2' ఉండదట



మలయాళీ నటుడు ఉన్ని ముకుందన్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'మార్కో'. సినిమా సీక్వెల్‌ను ఉద్దేశించి ఉన్ని ముకుందన్ తాజాగా కీలక ప్రకటన చేశారు. 'మార్కో 2' ఎప్పుడు ఉంటుందంటూ ఓ నెటిజన్ ఇన్‌స్టా వేదికగా కామెంట్ చేయగా ఆయన స్పందించారు. సీక్వెల్ చేయడం లేదన్నారు. కొన్ని కారణాల రీత్యా ఆ ప్రాజెక్టను ఆపేసినట్టు పేర్కొన్నారు. "క్షమించండి. 'మార్కో' చిత్రానికి కొనసాగింపుగా పలు ప్రాజెక్టలు చేయాలనే ఆలోచనను విరమించుకున్నా. ఆ ప్రాజెక్ట్‌పై ఎంతో వ్యతిరేకత వచ్చిన కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నా. 'మార్కో'కంటే భారీ, ఉత్తమ చిత్రాలను మీకు అందించడం కోసం నేను శ్రమిస్తుంటా" అని ఆయన పేర్కొన్నారు.

యాక్షన్ థ్రిల్లర్ మూవీగా 'మార్కో' తెరకెక్కింది. హనీఫ్ దర్శకుడు. ప్రతీకారం ప్రధానంగా.. హింసకి పరాకాష్ట అనిపించే సన్నివేశాలతో సాగే కథ ఇది. డబ్బున్న పెద్ద కుటుంబం, వ్యాపార సామ్రాజ్యం, శత్రువులు, వీళ్ల మధ్యలో పెంపుడు వారసుడు అనేది సినిమా నేపథ్యం. గతేడాది డిసెంబర్‌లో విడుదలైన చిత్రం మలయాళంలో విజయాన్ని అందుకుంది. సుమారు రూ.100 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టింది. తెలుగులోనూ చిత్రాన్ని విడుదల చేయగా ఇక్కడి వారిని ఆకట్టుకుంది. ఉన్ని ముకుందన్ నటనను సినీప్రియులు మెచ్చుకున్నారు. అయితే, దీనిలో హింస తీవ్రస్థాయిలో ఉందనే విమర్శలు ఎక్కువగా వచ్చిన విషయం తెలిసిందే.

# ఇది సమంజసమేనా?



తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్‌తో తాను కలిసి దిగిన పాత ఫొటో ఇటీవల వైరల్ కావడంపై బాలీవుడ్ నటుడు ఆమిర్‌ఖాన్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. పాత ఫొటోలను ఉపయోగించి ఇప్పుడు ట్రోల్ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్‌కు తుర్కియే సపోర్ట్ చేయడాన్ని తప్పుపట్టారు. "తుర్కియే ఆవిధంగా చేయడం సరికాదు. ఆ దేశం తీరుపట్ల ప్రతి భారతీయుడు ఆగ్రహానికి గురయ్యాడు. కొన్నేళ్ల క్రితం తుర్కియేలో భారీ భూకంపం వచ్చింది. క్లిష్ట సమయంలో ఆ దేశానికి సాయం చేయడంలో భారత్ ముందుంది. సుమారు ఏడేళ్ల తర్వాత ఎర్డోగాన్ ఇలా వ్యవహరించడం సరికాదు. ఒక నటుడిగా మన దేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ ఇతర దేశాలకు వెళ్తుంటా. అక్కడి వారితో ఫొటోలు దిగుతుంటా. ఆనాటి ఫొటోలను ఉపయోగించి ఇప్పుడు ఎలా ట్రోల్ చేస్తారు? తుర్కియే అధ్యక్షుడు ఈవిధంగా చేస్తారని 2017లో నాకు తెలియదు కదా" అని ఆమిర్ ఖాన్ అన్నారు.

ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు సాయం చేసిన తుర్కియేపై భారత్‌లో తీవ్ర నిరసనలు వ్యక్తమైన విషయం తెలిసిందే. అక్కడినుంచి వస్తువుల దిగుమతి నిలిపివేయాలంటూ 'బాయ్‌కాట్ తుర్కియే' నినాదంతో సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం జరిగింది. ఈక్రమంలోనే తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్‌తో ఆమిర్ కలిసి దిగిన పాత ఫొటో నెట్టింట వైరలైంది. ఆమిర్ నటించిన 'సితారే జమీన్ పర్' చిత్రాన్ని బాయ్‌కాట్ చేయాలని పలువురు పోస్టులు పెట్టారు.

# ప్రభుత్వ అవార్డుల వేడుకలు మిస్సవ్వొద్దు

ప్రభుత్వాలు నిర్వహించే సినిమా వేడుకకు తప్పనిసరిగా హాజరుకావాలని చిత్ర పరిశ్రమకు ఎఫ్‌డీసీ చైర్మన్, నిర్మాత దిల్ రాజు సూచించారు. 'తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్' ప్రదానోత్సవం శనివారం జరిగిన సంగతి తెలిసిందే. ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పేందుకు దిల్ రాజు తాజాగా ప్రెస్‌మీట్ నిర్వహించారు. "తెలంగాణ గద్దర్ అవార్డుల వేడుక నిన్న గ్రాండ్‌గా జరిగింది. ఆ విషయంలో ఆనందంగా ఉంది. దాని కోసం ఆరు నెలలుగా వర్క్ చేశాం. ఈ పురస్కారాలకు సంబంధించి కొన్ని నియమ నిబంధనలున్నాయి. ముందుగా 2024 చిత్రాలకే అవార్డులు ఇవ్వాలన్నది ప్లాన్. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన ఏడాదినుంచీ ఇస్తే బాగుంటుందని పలువురు సూచించారు. ఆమేరకు ఓ కమిటీ ఏర్పాటైంది. 2014 నుంచి 2023 వరకూ ఏడాదికి మూడు ఉత్తమ చిత్రాలను ఎంపిక చేయడం కష్టమైన పని. వేడుకలో పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు. సీఎం ఒక గంట కేటాయించారు. కానీ, ప్రోగ్రామ్ ప్లానింగ్ నాలుగున్నర గంటలుగా ఉంది. అందుకే రేవంత్ వేడుకకు వచ్చాక.. పరిస్థితి వివరించి, ఇంకా ఎక్కువ సమయం ఉండాలని వ్యక్తిగతంగా విజ్ఞప్తి చేశా. 'ఎంతసేపు ఉండాలి? అని అడిగారు. పూర్తయ్యే వరకూ ఉంటే చాలా హ్యాపీ సర్ అని చెప్పా. అలా 2:15 గంటలపాటు అక్కడ ఉన్నారు. సీఎం చేతుల మీదుగా అవార్డులను అందుకున్న వారంతా చాలా ఆనందంగా ఉన్నారు. ఈ పురస్కారాల వేడుక విషయంలో మాకు మార్గనిర్దేశం చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు. త్వరలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా అవార్డులిస్తుంది. ప్రభుత్వంనుంచి అవార్డులు వస్తున్నాయంటే.. చాలా జాగ్రత్తగా వాటిని స్వీకరించాలి. ఎక్కడున్నా, షూటింగ్‌తో బిజీగావున్నా రావాలి. ప్రభుత్వంతో ప్రయాణించాల్సిన బాధ్యత సినిమా వారందరిదీ.



ఇకపై ప్రభుత్వం తరపున అవార్డుల వేడుక ప్రకటన వచ్చినప్పుడు.. మీ డైరీల్లో నోట్ చేసుకుని, మీకు వచ్చిన అవార్డు తప్పకుండా స్వీకరించండి. చిత్ర పరిశ్రమకు ఇది నా విజ్ఞప్తి. అందరూ అర్థం చేసుకుంటారని అనుకుంటున్నా" అని పేర్కొన్నారు. వేడుకకు హాజరై, విజయవంతం చేసిన వారందరికీ ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్ ధన్యవాదాలు తెలిపారు.